## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:308 | మంగళవారం , జూన్ 10, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## శాఖల కేటాయింపుపై మల్లగుల్లాలు..

## అధిష్ఠానంతో సీఎం సంప్రదింపులు



హైదరాబాద్:
తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మరికాసేపట్లో దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపులపైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హెూంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది.

## పథకం మేరకే ప్రభాకర్‌రావు లొంగుబాటు: బండి సంజయ్



హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగిపోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు.“జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు? కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందే” బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## మల్‌రెడ్డికి బుజ్జగింపులు

## పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



రంగారెడ్డి,జూన్9:
మంత్రివర్గ విస్తరణలో చోటు-దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహానికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27 మంది ఉపాధ్యక్షులు..
## 69 మంది ప్రధాన కార్యదర్శులు..
## TPCC నూతన కార్యవర్గం ఇదే




2లో..

హైదరాబాద్:
టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ ప్రకటించింది. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్స్, జనరల్ సెక్రటరీ పదవులను భర్తీ చేసింది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు సోమవారం (జూన్ 9) రాత్రి ఏఐసీసీ కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. 27 మంది ఉపాధ్యక్షులకు టీపీసీసీ కార్యవర్గంలో చోటు కల్పించారు. 69 మందిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా నియమించారు. జనరల్ సెక్రటరీలుగా ఎమ్మెల్యేలు వెడ్మబొజ్జు, మట్టా రాగమయి, పర్ణికా రెడ్డి నియమితులయ్యారు.



2లో..

## హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఆన్ మిల్లెట్స్‌కు శంకుస్థాపన

హైదరాబాద్:
కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం హైదరాబాద్‌లో పర్యటించారు. నగరంలోని ఐసీఏఆర్-భారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ప్రాంగణంలో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ పేరుతో ఏర్పాటు కానున్న సంస్థకు శంకుస్థాపన చేశారు.

## అన్ని నియోజవర్గాల్లో ఎంఎస్ఎంఈల ఏర్పాటు: చంద్రబాబు

- “టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్” అని ఆయన అభిప్రాయపడ్డారు.
- ఈ నెలలోనే ‘తల్లికి వందనం’ పథకం అమలు చేస్తారు.
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తారు.
- ‘దీపం-2’ పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు అందిస్తారు.

2లో..



## వైకాపా నేతల భాషేంటి.. వారి ప్రవర్తనేంటి?: లోకేశ్



అమరావతి: మహిళలను కించపరిచేలా వైకాపా నేత సజ్జల చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేశ్ ఖండించారు. మహిళలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపితే అవమానిస్తారా? అంటూ మండిపడ్డారు. “వైకాపా నేతల భాషేంటి.. వారి ప్రవర్తనేంటి?మహిళలు నిరసన చేస్తే.. వైకాపా నేతలకు తప్పుగా కనిపిస్తోందా? వైకాపా నేతలు మహిళలను కించపర్చేలా మాట్లాడుతున్నారు. తల్లి, చెల్లిని తరిమేసిన జగన్‌ను వైకాపా నేతలు ఆదర్శంగా

## మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే కాళేశ్వరం రీ డిజైన్ చేశాం: హరీశ్‌రావు



హైదరాబాద్:
కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణ ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు ఆయన్ని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను హరీశ్‌రావు ఆయనకు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపించి వివరణ ఇచ్చారు. మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే రీడిజైనింగ్ చేసినట్లు చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్ల రీడిజైనింగ్ చేసినట్లు తెలిపారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మార్చినట్లు కమిషన్‌కు వివరించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా.. అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మార్పు జరిగిందన్నారు. స్థలాల మార్పు గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో జరిగిందని గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు చెప్పారన్న హరీశ్‌రావు.. వారి సూచన మేరకే స్థలం మార్చినట్లు తెలిపారు.

02

## ఆర్టీసీ ప్రయాణికులకు షాక్.. బస్‌పాస్ చార్జీలు భారీగా పెంపు

హైదరాబాద్:
తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణీకులపై చార్జీల బాదుడుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే తాజాగా బస్ పాస్ రేట్లను భారీగా పెంచింది. దాదాపు 20 శాతానికి పైగా బస్ పాస్ రేట్లను పెంచుతూ ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ఇక, పెరిగిన ధరలు నేటి నుంచే అమలులోకి రానున్నాయి. బస్ పాస్ ఛార్జీలు పెరగడంపై ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన రేట్ల ప్రకారం..

- రూ. 1300 ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ రూ.1600లకు పెంపు
- రూ.1,150 ఉన్న ఆర్డీనరీ బస్ పాస్ రూ.1400లకు




పెంపు.

బస్ పాస్ చార్జీలు భారీగా పెరగడంతో విద్యార్థులు, ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కాలేజీలకు ఎలా వెళ్లాలని విద్యార్థులు.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఛార్జీల పెంపుపై పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# సంపాదకీయం

## రెండవ ప్రశ్న



పుస్తకం ప్రచురణ కంటే ఆ పుస్తకాన్ని సాటి రచయితకు చేరవేయడమే ఎక్కువ ఖర్చు అని తెలిసిన రోజు రచయితకు కలిగే ఇబ్బంది, బాధ అన్యులకు తెలియవు. ఎన్నో రాత్రిళ్లు జాగారం చేసి, కొన్ని మార్లు సెలవు పెట్టి, ఇంకొన్నిసార్లు అత్యవసర పనులూ ఆరోగ్య పరీక్షలూ వాయిదా వేసి, ఎలాగోలా పుస్తకం రాసి, అందుకై వేల రూపాయలు వెచ్చించి పుస్తకం ప్రచురించాక రచయితకు ప్రాథమికంగా అనిపించేది సాటి రచయితలు చదివితే బాగుండు, చదివి ఒక మాట చెప్తే బాగుండు అని! ప్రతి కొలతకూ కొన్ని ప్రమాణాలున్నట్టే ప్రతి రచయితకూ కొన్ని ప్రమాణాలు ఉంటాయి. తాను ప్రచురించిన పుస్తకాన్ని ఏ పదిమంది చదివితే రచయితగా గుర్తింపు పొందుతాడో అతనికి అంచనా ఉంటుంది. కాని ఆ పదిమందికి పుస్తకం పంపడం ఎట్లా? వాట్సప్‌లో మెసేజ్ పెట్టాలి. అడ్రస్ తెప్పించుకోవాలి. కొరియర్ ఆఫీసుకు వెళ్లాలి. కొరియర్ చేయాలి. పుస్తకం వెల నూట యాభై అయితే కొరియర్ వెల కూడా అంతే ఉంటుంది. ఖర్చు మీద ఖర్చు. అయినా సరే పుస్తకం పంపి సంతృప్తి పడతాడు రచయిత. అయితే పుస్తకం అందుకున్నవారు వెంటనే పుస్తకం చదివేస్తారా? కొందరు ఫ్రమ్ అడ్రస్‌ను చూసి కవర్‌ను విప్పనే విప్పరు. కొందరు కవర్ విప్పి కృతజ్ఞతల కాలమ్‌లో తన పేరేమైనా రాశాడా చూస్తారు. కొందరు ముందుమాటలు తిరగేసి%-% అవి రాసిన వాళ్ల పేరు చేసి %-% హు... ఇతగాడు ముందుమాట రాసేంతటి వాడయ్యాడా అని ఆ పగను పుస్తకం మీద చూపి పక్కన పెడతారు. కొందరి అశ్రద్ధ వల్ల%-% పాపము శమించుగాక%-% పుస్తకం వచ్చీ రాగానే న్యూస్‌పేపర్లలో కలిసిపోయి మరి కనిపించదు. పుస్తకం అందుకున్న పదిమందిలో ఒక్కరంటే ఒక్కరు కూడా 'పుస్తకం అందింది. థ్యాంక్యూ. చదివి అభిప్రాయం తెలుపగలను' అని మెసేజ్ పెట్టరు. రచయితే చూసి చూసి 'దొరవారూ... పుస్తకం అందినదా' అని మెసేజ్ చేస్తే అప్పుడు బొటనవేలు చూపుతారు.మనం పంపిన పుస్తకాన్ని అందుకున్నవారు చదవాలి అనే అంధ విశ్వాసం నుంచి బయట పడటం రచయితల ఆరోగ్యానికి మంచిది అనిపిస్తుంటుంది. పుస్తకం అందుకున్నవారు గతంలో మనకు తెలిసినవారు అని నేడు అనుకోకూడదు. గతంలో వారు రచయితలు కావచ్చు. గతంలో పుస్తకాలు చదువుతూ ఉండుండొచ్చు. ఇప్పుడూ సాహితీ సమావేశాల్లో అధ్యక్ష స్థానాల్లో, వక్తల స్థానాల్లో కనిపిస్తూ ఉండొచ్చు. అంతమాత్రం చేత వారు పుస్తకాలు చదువుతున్నట్టుగా భావించరాదు. కొందరు పిల్లల బాగోగుల్లో ఉంటుండొచ్చు. కొందరు ఉద్యోగ ఒత్తిడిలో ఉంటుండొచ్చు. కొందరు కుటుంబ సభ్యులూ... బంధువులూ తెచ్చే తంటాల్లో ఉంటారు. కొందరికి ఆర్థిక వ్యవహారాలు ఉంటాయి. కొందరు ఫేస్‌బుక్కుల్లో, రీల్సుల్లో జీవితాన్ని ఖర్చు చేస్తూ ఉండొచ్చు. ఇవన్నీ లేకపోయినా తోటి రచయితపై చిన్నచూపు గ్యారంటీ. అదీ గాకుంటే వ్యక్తిగత అభిరుచి చాలా ఎదిగి చాలా గొప్ప సాహిత్యపు రుచిలో 'ఈ యావరేజ్ రచన ఏం చదువుతాములే' అనుకుంటూ కూడా ఉండొచ్చు. ఇవన్నీ ఉన్నా సరే, ఒక కొత్త పుస్తకం రచయిత పంపితే చూసి నాలుగు పేజీలైనా చదివి, పుస్తకాన్ని అంచనా గట్టి, చిన్నపాటి వ్యాఖ్య చేయగల సమర్థులే వీరు. పుస్తకం పంపిన రచయితను ఆ మాత్రం ఉత్సాహపరచలేరా? పుస్తకాలను రచయితలే చదవనప్పుడు పాఠకులు ఎందుకు చదవాలి అనే ప్రశ్న వినిపిస్తూ ఉంటుంది. నిజమే. ఒక పుస్తకం వస్తే, అది మంచి పుస్తకమైనా సరే, వర్తమానంలోని సాటి రచయితలు ఎవరూ దానిపై పోస్ట్ రాయరు. నేను చదివాను... మీరూ చదవండని రికమండ్ చేయరు. అసలు చూడనట్టే నటిస్తారు. కాని తమ పుస్తకాలు మాత్రం అందరూ చదివి, పోస్టులు రాయాలి... పాఠకులు చదవాలి అని కోరుకుంటారు. కామన్ సెన్స ప్రకారం ఇదెలా సాధ్యం? మనం ఇస్తే కదా తిరిగి వస్తుంది.క్రికెట్ వ్యాపారులు తమ క్రికెట్‌ను బుర్రల్లో ఎక్కించగలుగుతున్నారు. భక్తి ఆరాధకులు భక్తిని జనుల జీవనంలో అనుక్షణం నింపడానికి ప్రయత్నిస్తున్నారు. సినిమా బేహారులు పాలాభిషేకాలు ఎలా చేయాలో, పోస్టర్ల ముందు పొర్లుదండాలు ఎలా పెట్టాలో నరాల్లో కూరుతున్నారు. మత్తుపదార్థాలు అమ్మేవాళ్లు వాటికై జీవితాలు అంకితం చేసే స్థాయిలో సామాన్యులను బానిసలుగా మార్చగలుగుతున్నారు. వీరంతా సక్సస్ అయినప్పుడు రచయితలందరూ కలిసి ఒకరికై ఒకరు మద్దతుగా నిలిచి ప్రజలను పాఠకులుగా మలచలేరా? క్యూలలో ఎగబడని, తొక్కిసలాటలకు చోటివ్వని, అల్పమైన కారణాలకు, ఆసక్తులకు జీవితాలను బలి ఇవ్వని వివేకవంతమైన జిజ్ఞాసువు సమాజాన్ని నిర్మించలేరా? దేశంలో సగటు మనిషి, విద్యార్థి, గృహిణి, ఉద్యోగి, వర్తకునికి అవసరమైన మేధో ఆహారమనే బుర్ర తిండి పుస్తకంలో దొరుకుతుందని ఒప్పించలేరా? 'ఇటీవల నీవు చదివిన పుస్తకం ఏది?' అనే ప్రశ్న కేవలం ఉద్యోగార్థిని ఇంటర్వ్యూల్లో అడిగేది మాత్రమే అనుకున్నాళ్లు ఈ సమాజపు మేధోవికాస స్థాయి ఎదగదు. మరేం చేయాలి? మన మర్యాదల ప్రమాణాలు మారాలి. ప్రశ్నల తీరు మారాలి. సంస్కారాన్ని ఎంచేందుకు కొలమానాలు మారాలి. సమాజంలోని ప్రతి లేయర్‌లో కుశల ప్రశ్నల నమూనాను నిర్దేశించుకోవాలి. సాటి మనిషి ఎదురుపడితే మొదటి ప్రశ్న%-% ఎలా ఉన్నావు? అయ్యాక రెండవ ప్రశ్న-ఏ పుస్తకం చదువుతున్నావు అనేదిగానే ఉండాలి.సవాలక్ష రుగ్మతలకు మాత్రమే కాదు అగణిత తొక్కిసలాటలకూ ఈ ప్రశ్నే టీకా.

## తెలంగాణలో బెట్టింగ్ యాప్‌ల వేధింపులకు మరో యువకుడు బలి

మొదటిపేజీ తరువాయి
అదేపనిగా బెట్టింగ్‌పెడుతూ.. ఆన్‌లైన్‌గేమ్స్‌ఆడుతూ.. ఉన్నదంతా పోగొట్టుకుని అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆస్తులు తాకట్టుపెట్టి, లోన్‌యాప్‌లలో అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. అప్పులు, లోన్లు ఇచ్చినోళ్ల వేధింపులు భరించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుని కుటుంబాల్లో విషాదం నింపుతున్నారు.

తాజాగా తెలంగాణలో మరో యువకుడు బెట్టింగ్ యాప్ భూతానికి బలయ్యాడు. అత్యాశకు బెట్టింగ్ యాపుల్లో పందెలు పెట్టి.. నష్టాలు రావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది. మృతుడి బంధువుల వివరాల ప్రకారం.. తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లె గ్రామానికి చెందిన తుమ్మల వంశీ (25) కరీంనగర్‌లో వీల్ అలైన్మెంట్ మెకానిక్ వర్క్ చేస్తుంటాడు. ఈ క్రమంలో బెట్టింగ్ మోజులో పడిన వంశీ.. రూ.10 లక్షల వరకు అప్పులు చేసి ఆన్లైన్‌లో బెట్టింగ్ పెట్టాడు.బెట్టింగ్‌లో లాస్ రావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆందోళనకు గురయ్యాడు. ఇక చేసేదేమి లేకపోవడంతో సోమవారం (జూన్ 9) పొలం దగ్గర చెట్టుకు ఉరివేసుకొని వంశీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చేతికి అందొచ్చిన కొడుకు బెట్టింగ్ భూతానికి బలికావడంతో మృతుడి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే కాళేశ్వరం రీ డిజైన్ చేశాం: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు.

**స్వయంగా కేసీఆర్ వెళ్లి అడిగినా..**

"కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం.

ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం" అని హరీశ్‌రావు అన్నారు.

## అన్ని నియోజవర్గాల్లో

### ఎంఎస్‌ఎంఈల ఏర్పాటు: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి
అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈలు ఏర్పాటు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు.

"టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది.

అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుంది" అని చంద్రబాబు అన్నారు.

## పాడి కౌశిక్‌రెడ్డిపై కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరణ



పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

## హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్‌కు శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి
ఈ సంస్థ సిరిధాన్యాల పరిశోధన, అభివృద్ధి శిక్షణ, ప్రాచుర్యం కల్పించే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ల ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ఇది మార్గదర్శకంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి భగీరథ్ చౌదరి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రైతులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో పర్యటిస్తున్న కేంద్రమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, భగీరథ్ చౌదరిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కొన్ని అభ్యర్థనలతో కూడిన లేఖను వారికి అందించారు. "కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్రంలో నెలకొల్పాలి. ఆయిల్‌పామ్ రైతులకు గెలల కనిష్ఠ మద్దతు ధర రూ.25వేలుగా నిర్ణయించాలి. ఆయిల్‌పామ్ దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి. హార్టికల్చర్ యూనివర్సిటీకి నిధులు మంజూరు చేయాలి" అని లేఖలో విజ్ఞప్తి చేశారు.

## 27 మంది ఉపాధ్యక్షులు.. 69 మంది ప్రధాన కార్యదర్శులు..



మొదటిపేజీ తరువాయి
ఉపాధ్యక్షులుగా ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఛాన్స్ దక్కించుకున్నారు. టీపీసీసీ నూతన కార్యవర్గంలో ఒక ఎంపీ, ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలకు అవకాశం దక్కింది. టీపీసీసీ నూతన కార్యవర్గంలో అధిష్టానం సామాజిక న్యాయం పాటించింది. ఏకపక్షంగా కాకుండా అన్ని వర్గాలకు చోటు కల్పించింది. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు లేకుండానే టీపీసీసీ కమిటీ ప్రకటించింది ఏఐసీసీ. వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌కు భారీగా పోటీ ఉండటంతో ప్రస్తుతం ఈ నియామకాలను ఏఐసీసీ పక్కన పెట్టినట్లు తెలుస్తోంది.

కాగా, తెలంగాణ పాలిటిక్స్‌లో మంత్రి వర్గ విస్తరణ, టీపీసీసీ నూతన కార్యవర్గం ఈ రెండు అంశాలు గత కొద్ది నెలలుగా పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. 15 నెలలుగా ఇవాళ, రేపు అంటూ ప్రచారం జరిగింది. జిల్లాల ప్రాతినిధ్యం, సామాజిక సమీకరణాలు, సీనియార్టీ, లాయల్టీ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని మంత్రి వర్గ విస్తరణ, టీపీసీసీ నూతన కార్యవర్గం ఎంపికపై టీపీసీసీ, ఏఐసీసీ తీవ్ర కసరత్తు చేసింది. ఈ క్రమంలోనే 2025, జూన్ 8వ తేదీన మంత్రి వర్గ విస్తరణ చేపట్టింది ప్రభుత్వం. రాష్ట్ర కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు మంత్రులను తీసుకున్నారు. ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి వర్గ విస్తరణ జరిగిన 24 గంటల్లోనే టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని కూడా ప్రకటించింది ఏఐసీసీ. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం (జూన్ 9) ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో దాదాపు గంటపాటు సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మంత్రి వర్గ విస్తరణ, టీపీసీసీ నూతన కార్యవర్గం, స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. కేసీ వేణుగోపాల్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ ముగిసిన నిమిషాల వ్యవధిలోనే ఏఐసీసీ టీపీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించింది.

## జర్నలిస్ట్ సంక్షేమ చట్టాల రద్దు

### రద్దు చేసిన వాటిని పునరుద్ధరించాలి

### కేంద్రానికి జర్నలిస్ట్ సంఘాల నిరసన

దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణ అన్నారు. ఆయా రెండు చట్టాల రద్దును నిరసిస్తూ ... సోమవారం కలెక్టరేట్ ఎదుట వర్కింగ్ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. అటువంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్ ల పరిస్థితులు దృష్టి లో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని, అలాగే ఉద్యోగ భద్రతతో పాటు- వేతనాలు చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని, అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటు-ను తాము ఎప్పటినుంచో స్వాగతిస్తున్నామన్నారు. వీటితోపాటు- అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీ-ల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసరావు,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు,కార్యదర్శి కె. మదన్.చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, జర్నలిస్టు నేతలు వి. శ్రీనివాసరావు, కృష్ణ మూర్తి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కామన్న, కె.వి శర్మ, చక్రి,నాయుడు, సత్య నారాయణ, శ్రీ లత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# చిరిగిన, పాత నోట్లు మా బ్యాంకులో చెల్లవ్ : బ్యాంకు మేనేజర్లు

**జనసముద్రం వెంకటాపురం జూన్ 10:** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డిస్టిక్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ వాళ్లు చిరిగిన, పాత నోట్లు మా బ్యాంకులో తీసుకోరు అని బ్యాంకు మేనేజర్లు చెప్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ చిరిగిన లేదా పాత నోట్లు మీ దగ్గరలో ఉన్న బ్యాంకులలో మార్చుకోవచ్చని మార్గదర్శకాలు ఇచ్చిన వెంకటాపురం మండలంలోని మేనేజర్లు మాత్రం మేము తీసుకోము మీరు ఎక్కడ చెప్పుకున్నా మాకు అభ్యంతరం లేదంటూ దురుసుగా




ప్రవర్తిస్తున్నారు. పాత నోట్లోనూ బ్యాంకు వాళ్లు తీసుకోకపోతే ఇంకా ఎవరు తీసుకుంటారు దీనిపై ఆర్బీఐ అధికారులు స్పందించాలని ఖాతాదారులు వాపోతున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోట్ల మార్పిడి విషయంలో కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. సాధారణంగా బ్యాంకులు చిరిగిన లేదా పాత నోట్లను తిరిగి తీసుకొని కొత్త నోట్లను ఇస్తాయి. అది ప్రభుత్వ బ్యాంకైనా, ప్రైవేట్ బ్యాంకైనా నోటు స్పష్టంగా గుర్తించదగిన స్థితిలో ఉంటే వాటిని తప్పక మార్చుకోవచ్చు.? ఆర్బీఐ (నోట్ రీఫండ్) రూల్స్ 2009 ప్రకారం చిరిగిన, చెదిరిన, టేప్ అంటించిన కరెన్సీ నోట్లను మార్చుకోవడానికి లేదా రీఫండ్ చేయడానికి ఏ బ్యాంకూ నిరాకరించడానికి వీల్లేదు. ఒకవేళ నిరాకరిస్తే వినియోగదారులు ఆన్లైన్లో ఫిర్యాదు చేయవచ్చు. జరిమానాతో పాటు సంబంధిత బ్యాంకుపై చర్య తీసుకునే అధికారం ఆర్బీఐకి ఉంటుంది.

# కార్మికులకు ఔషధాలను సరఫర చేయడం లో జాప్యం చేయకూడదు

**జనసముద్రం రామకృష్ణాపూర్ జూన్ 10** సింగరేణి సంస్థలో కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతినెల సరఫరా చేసే ఔషధాలు సరిపడ లేనందున గత రెండు నెలల నుండి కార్మికులకు ఔషధాలు అందించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ లోని ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య,కేంద్ర కార్యదర్శి అక్బర్ ఆలీ,శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీ సైదా,మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలో వేల కోట్ల లాభాలు అర్జిస్తున్న



కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు పదవి విరమణ పొందిన కార్మికులకు ప్రతినెల దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన ఔషధాలు గత రెండు నెలలుగా పూర్తిస్థాయిలో సరఫరా లేక కార్మికులు,పదవి విరమణ పొందిన కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలు దఫాలుగా యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన నేటికి సమస్య పరిష్కారం కాలేదని ఔషధాలు పూర్తిస్థాయిలో సరఫరా లేకపోవడం వల్ల నెలకు ఇవ్వాల్సిన ఔషధాలను పది రోజులకు కుదించి ఇవ్వడం జరుగుతుందని, దీనివల్ల కార్మికులు అసంతృప్తితో ఉన్నారని దూర ప్రాంతాల నుండి పదవి విరమణ పొందిన కార్మికులు పది రోజులకోసారి,ఐదు రోజులకు ఒకసారి ఔషధాలు ఇస్తున్నారని దీనివల్ల కార్మికులు పదవి విరమణ పొందిన కార్మికులు తీవ్ర ఇబ్బందులకు, ఆందోళనలకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించి ఔషధాలను వెంటనే పూర్తిస్థాయిలో సరఫరా చేసి కార్మికులందరికీ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య,మందమర్రి బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాథుని సుదర్శన్,హాస్పిటల్ పిట్ కార్యదర్శి నాగేంద్ర బట్టు,సంపత్,అఫ్రోజ్ ఖాన్,అడ్డు శ్రీనివాస్, గజ్జి రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఏరియా వైద్యశాల సూపరిండెంట్ నల్ల నారాయణరెడ్డి కి సన్మానం..

**జనసముద్రం న్యూస్ జూన్ 10** తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ శ్రీ నల్ల నారాయణరెడ్డి ని హుజురాబాద్ పట్టణములోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య బీసీ సిటిజన్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందుపట్ల జనార్ధన్ సందేల వెంకన్న మాట్లాడుతూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్కు శ్రీ నల్ల నారాయణరెడ్డి సుపరిండెంట్ గా రావడం పట్ల హర్షం వ్యక్తం



చేస్తూ వైద్యో నారాయణ అనే విధంగా పనిచేస్తూ హాస్పిటల్ కు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరినారు . ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యులది ప్రధాన పాత్ర అని గుర్తిస్తూ వైద్యులందరూ సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ సరి అయిన విధంగా తమ బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేసినారు అదేవిధంగా హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ గానే కాకుండా ఒక వైద్యాధికారిగా పనిచేస్తూ వైద్యులతో పాటు ప్రజలందరికీ ఆదర్శంగా ఉంటూ హుజూరాబాద్ ప్రాంతంలోని ప్రజల ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూ ఉత్తమ వైద్యాధికారిగా రాణించాలని ఆకాంక్షించినారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్ ,కోశాధికారి ఆకుల సదానందం, కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్ ,విలేకరులు ఇప్పకాయల సాగర్ ,రాఘవుల శ్రీనివాస్ ,ముషం రమేష్ ,బీసీ నాయకులు సందుపట్ల సదానందం ,గరవేనా శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లి లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 10** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్పల్లి లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు.. ఈ సందర్భంగా చెరువు వద్ద అసంతృప్తిగా జరుగుతున్న పనులు పై అసహనం వ్యక్తం చేశారు.. చెరువును రెండు సంవత్సరాల క్రితమే ఎంతో సుందరీకరణగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 17 కోట్లు నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టామని.. ఇక్కడ కాలనీవాసులు దోమలతో ఇబ్బంది పడుతున్న నేపద్యంలో గుర్రపు డెక్క నిర్మూలన, చెరువు శుద్ధి మరియు బతుకమ్మ కుంట ఎంతో అందంగా తీర్చిదిద్దామని.. ఇంకా చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు. అలాగే చెరువు వద్ద మట్టి తెచ్చి వేయడం పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాహనాలు పార్కింగ్ సంబంధించి నిర్మూలన చర్యలు తీసుకోవాలని, చెరువుని ఎంతో అభివృద్ధి చేద్దామన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం



కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అన్ని విభాగాల అధికారులు మరియు అసోసియేషన్ సభ్యులతో సోమవారం నాడు సమస్యలపై చర్చించారు.. ఇందులో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి వారి కాలనీలో ఉన్న డ్రైనేజ్, విద్యుత్ ,రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు సమస్యలపై వినతి పత్రాలు అందించి వారి సమస్యలను వివరించారు. వర్షాకాలం దృష్ట్యా కొన్ని కొన్ని కాలనీలో నీరు నిలవ ఉండడం వల్ల ఎన్నో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అలాగే డ్రైనేజ్ సమస్యలు అక్కడక్కడ ఉన్నాయని ఆర్ఆర్ నగర్, హెచ్ సి ఎల్ కాలనీ మొదలగు కాలనీ వాసులు వివరించడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వారి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ పత్రాలు అందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్లో ఉండిపోయాయని కొన్ని పనులు నిధులు కేటాయించినా కూడా ముందుకు సాగనివ్వడం లేదని, అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. బోయిన్పల్లి లోని ప్రధానంగా రోడ్డు విస్తరణ పనులు కూడా ఆగిపోవడాన్ని ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు.. వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళతామని అన్ని సమస్యలు సత్వరమే పూర్తి చేస్తామని ప్రజలకు ఎప్పుడూ నేను అండగా ఉంటానని అభివృద్ధికి ఎక్కడైనా అధికారులు కానీ, ప్రభుత్వం కానీ నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన పోరాడడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.. శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారులు కూడా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు... ఈ కార్యక్రమంలో అన్ని విభాగా ల అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# నవాబుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ముగ్గులు పోయడం జరిగింది

**చిగురు మామిడి జనసముద్ర న్యూస్ జూన్ 9:** ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి సంపత్ గారు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల కిసాన్ సెల్ కాంతాల మైపాల్ రెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని ఆదిమల్లయ్య, కాంగ్రెస్ పార్టీ



నాయకులు బోయిని వంశీకృష్ణ, ఠాగూర్ దిలీప్ సింగ్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కాంతాల శిల్పారెడ్డి, ఠాగూర్ సరిత తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా భగవాన్ బీర్ష ముండా వర్ధంతి

**జనసముద్రం వెంకటాపురం జూన్ 10:** గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో కొమరం భీం కాలనిలో బీర్ష ముండా 125 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. 19వ శాతాబ్దంలో చివరి సంవత్సరాల్లో ఉల్గులాన్ అనే పేరుతో ఒక గొప్ప ఉద్యమం నడిపించారనీ తెలిపారు. సుగుణా ముండా, కర్మీ హాతుల కుమారుడైన బిర్సా, 1875 నవంబర్ 18వ తేదీన ఝూర?ండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారు. ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ప్రసంగిస్తూ,ముండా జనజాతివారిని ఆంగ్లేయుల నుంచి విముక్తి చేసేందుకు ఒక ఉద్యమానికి నేతృత్వం వహించారని. కాలేజీలో, స్కూల్ లో జరిగే వక్తృత్వం, చర్చా కార్యక్రమాల్లో ఆయన ఎప్పుడూ వనవాసీల నీరు, అడవి, భూమి హక్కుల గురించి ఎంతో గట్టిగా వాదించేవారని తెలిపారు. అనేక ఉద్యమాలు చేస్తూ 1900 జూన్ 9వ తేదీన బిర్సా తుది శ్వాస విడిచారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ఈనాడు ఆదివాసి సమాజ ఉద్యమ బాట పట్టాల్సి ఉంటుందని చట్టాలు జీవోల అమలుకై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్పి కార్యకర్తలు పర్శిక బాబూరావు, పూనెం కృష్ణ కొమరం భీం కాలని ఆదివాసులు పాల్గొన్నారు.



# నల్గొండ :రాజీనామాలు షురూ హస్తంలో మంటలు

జిల్లా నుంచి మంత్రి పదవులు ఇద్దరు ఆశించిన విషయం తెలిసిందే ముఖ్యంగా మొదటి నుంచి మంత్రి పదవి ఆశించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అధిష్టానం షాక్ ఇచ్చింది దింతో పార్టీలో అసంతృప్తి జ్వాలాలు రగులుతున్నాయి మంత్రి పదవి ఇస్తారని మోసం చేశారాని చండూర్ మండలానికి చెందిన పలువురు నేతలు రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు



# ఘటకేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడు మిస్సింగ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.10) జనసముద్రం న్యూస్** ఘనపూర్,ఏదులబాద్ నివాసి అయిన సాజన్ వికాస్ తండ్రి సహాని,వయసు: 21 సం,కూలి,బీహార్ వాస్తవ్యులు తన తమ్ముడు అయినటువంటి సాజన్ కుమార్ తండ్రి సహాని వయస్సు:17 సంవత్సరాలు తేదీ 08.06.2025 న సమయం ఉదయం సుమారు 7 గం. లకు ఎదులాబాద్ సరస్సు వద్ద గడ్డి కొయ్యడానికి వెళ్ళి ఇంకా తిరిగిరాలేదాని,చుట్టుప్రక్కల విచారించిన ఉపయోగం లేదని తెలుపుతూ ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరపడం జరుగుతుంది. మిస్సింగ్ బాలుడికి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడని,ఎత్తు 5.6”,రంగు:నలుపు. ఇతని ఆచూకీ తెలిసిన వారు ఎస్సై శేకర్-8712662183.ఘట్కేసర్ పోలీస్ స్టేషన్: 8712662705.ను సంప్రదించగలరు.



# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.10) జనసముద్రం న్యూస్** ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ఉత్తరలాను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తేదీ 09/06/2025 నాడు 79 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.



# పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జూన్ 10 మెదక్ జిల్లా** చిన్న శంకరంపేట మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద అరు పథకాల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మండిపడ్డారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో అక్రమాలు జరిగాయి అంటూ ఎంపీడీవో ఆఫీస్ వద్ద చేపట్టిన ధర్నాలోఆయన పాల్గొన్నారు. మాయమాటలు చెప్పి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో వికలమైందని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పొగుల రాజు , సురేష్ గౌడ్,లింగాగౌడ్, ఆకుల రాజు,ప్రవీణ్ గౌడ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.10) జనసముద్రం న్యూస్** బీబీనగర్ మండలం నీలా తండా గ్రామపంచాయతీ చోక్ల తండా వాసులు నునావత్ సత్తమ్మ ఆదివారం రోజున అకాల మరణం పొందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బానోత్ కవి నాయక్,ధారావత్ శ్రీకాంత్ నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు రమేష్ నాయక్,బానోత్ పాండు నాయక్,భాను ధర్మానాయక్,బానోత్ పాండు నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల అధ్యక్షుడిగా మహేష్ ని సన్మానించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూన్ 10** 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయశంకర్ కాలనీలో జరిగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మహేష్ కాలనీ వాసులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేష్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే కార్పొరేటర్ మాట్లాడుతూ జయ శంకర్ కాలనీలో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు కాలనీ ప్రజలందరికీ అన్నివిధాల సహకారాన్ని అందిస్తూ, కాలనీ అభివృద్ధికి తోర్పడాలని అన్నారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మన మున్సిపాలిటీ మన అభివృద్ధి గురించి ప్రత్యేక అవగాహన సదస్సు పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ




**జన సముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**
అశ్వారావుపేట పేరాయిగూడెం గుర్రాలచెరువు గ్రామ పంచాయతీలను కలిపి కొత్త మున్సిపాలిటీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మన మున్సిపాలిటీ మన అభివృద్ధి అనే అవగాహన సదస్సును స్థానిక ఆర్%a%బీ గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ. సమావేశానికి అధ్యక్షత వహించారు. జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు స్థానికులు మండలస్థాయి నాయకులు అఖిలపక్షాలు మున్సిపల్ నిపుణులు పాల్గొన్నారు. కొత్త మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమైన సలహాలు సూచనలు అనుభవజ్ఞుల నుంచి సేకరించాము. నూతన మున్సిపాలిటీ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించనున్నట్టు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వివరించారు. త్రాగునీటి సరఫరా రహదారులు విద్యుత్ వ్యవస్థ ఆరోగ్యం విద్యా సదుపాయాలతో పాటు అన్ని రంగాల అభివృద్ధిపై దృష్టి పెట్టనున్నామన్నారు. మున్సిపాలిటీ రూపంలో అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. నూతన మున్సిపాలిటీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, తుమ్మల నాగేశ్వరరావు కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల భాగస్వామ్యం వారి సహకారం వల్లే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి...



**జనసముద్రం న్యూస్ జూన్ 10**
హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. హుజురాబాద్ లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని , వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఈ కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కాలేజీ గ్రౌండ్, హై స్కూల్ గ్రౌండ్ లు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ,హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్ ,తూర్పాటి రాజు ,సంపెల్లి సంపత్ రావు ,కొలగాని రాజు బైరెడ్డి ,రమణారెడ్డి ,ర్యాకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 9**
మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12,000 వేలు ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపికేఎంఎస్ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఉమా గాని సత్యం లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న ఇప్పటికీ ఆత్మీయ భరోసా అమలకు నోచుకోలేదని అన్నారు అలానే ఈ పథకం అటికెక్కించడానికి ఉపాధి హామీ పనికి వెళ్లే వారికే ఈ పథకం వర్తిస్తుందని ఉపాధి హామీలో కనీసం 20 రోజులు పని చేసి ఉండాలని ఇలాంటి షరతులు పెట్టి ఈ పథకమును వాటికి ఎక్కించే పని చేస్తున్నారని ఆరోపించారు తెలంగాణ రాష్ట్రంలో 50 శాతం కు పైగా వ్యవసాయ భూములు అరాకొర ఉండి కూలి పై ఆధారపడుతున్నారు వ్యవసాయ రంగంలో ఆధునికరణ యాంత్రికరణ వల్ల ఏడాదిపుకున్న వ్యవసాయ రంగంలో పని దొరికే పరిస్థితి లేదు దీనివల్ల చాలా తక్కువ ఆదాయంతో జీవించే పరిస్థితి కొనసాగుతుంది ఇలాంటి దుస్థితి వలన వ్యవసాయ కూలీలు దుర్మార్గమైన జీవితాన్ని గడుపుతున్నారు విద్యా వైద్యం తలదాచుకునే గూడు లేక జంతువుల మాదిరిగా బ్రతుకుని ఎలా తీస్తున్న పరిస్థితి కొనసాగుతుంది రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు 90 శాతం వ్యవసాయ రంగ కూలిలే పొట్ట గడవడం గగనమైన పరిస్థితి పోష్టికి ఆహారం లేక కూలీల పిల్లలు తగినంత బరువు లేక రోగాలను పడుతున్నారు శరీరంలో తగినంత రక్తం లేక ఉన్న మహిళలు 50 శాతం మంది వ్యవసాయ కూలీ మహిళలు ఉన్నారని అన్నారు ఇచ్చిన హామీల ప్రకారం ఎటువంటి ఎటువంటి షరతులు లేకుండా పూజ చేసే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12000 వెంటనే ఇవ్వాలి నేటి వరకి ప్రతి కూలికి 18000 అకౌంట్లో వేయాలి గ్రామసభలు ఏర్పాటు చేసి వ్యవసాయకూల్ని గుర్తించి కూలి చేసే వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులు ఇవ్వాలి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంవత్సరానికి 10 లక్షల కోట్లు కేటాయించాలి రోజు కూలి 600 ఇవ్వాలి వ్యవసాయకులకు సమగ్ర వేతన చట్టాన్ని అమలు చేయాలి వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథం ద్వారా అన్ని రకాల జబ్బులకు నాణ్యమైన వైద్యం అందించాలి కూలీలుగా గుర్తించిన వారికి ప్రమాద భీమా జీవిత బీమా పథకాన్ని వర్తింపజేయాలి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు డిడి గీత చేనేత వృద్ధులకు సంవత్సరం 45000 ఇస్తానని ప్రకటించాడు వీటితోపాటు కూలీల కూడా పెంచాలని డిమాండ్ చేస్తుంది వ్యవసాయ కూలీలకు స్థలం కేటాయించి ఇంద్ర మేలు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జక్కుల యాకయ్య పూజల లచ్చయ్య భక్తుల ధనంజయ జల్లి వెంకన్న జానీ తిరుపతి రెడ్డి మహేష్ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

- మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి వలనే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు
- ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన



**జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్9:**
ఎల్కతుర్తి మండలంలోని వల్బపూర్ గ్రామంలో పడితల బతుకమ్మ, కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఈరోజు వారికి ముగ్గు పోయడం జరిగింది, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి,ఎర్రోళ్ల చైతన్య, మాట్లాడుతూ పేదల కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ కృషి వలనే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు,ఈ ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల్లో సంతోషాన్ని నింపడమే తమ ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మంద, సుమన్ గౌడ్, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు, పడితేలా బతుకమ్మ, రాజేశ్వరరావు, స్వామి రావు, ఇంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, అంబాల రమేష్, గొర్రె శ్రీనివాస్, వల్బాపూర్, గ్రామ కార్యదర్శి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.10) జనసముద్రం న్యూస్ తుర్కపల్లి:-**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రైతు చట్టంలో భాగంగా ప్రతీ గ్రామంలో రెవిన్యూ సధస్సులను నిర్వహిస్తున్నది.కావున సోమవారం రోజున తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవిన్యూ సాధస్సులో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి పాల్గొని ఆ గ్రామ ప్రజలు వారి భూ సమస్యలకు సంబందించిన దరఖాస్తులు రెవిన్యూ అధికారులకు ఇస్తున్న తీరును పరిశీలించారు.ఈ దరఖాస్తులను వెంటనే విచారించి,వారికి తగిన న్యాయం చేయాలనీ అధికారులకు సూచించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్,డిప్యూటీ తహసీల్దార్,ఆర్ఐ లు ,రెవెన్యూ సిబ్బంది మరియు మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ మండలంలో రెవెన్యూ సదస్సు:మొత్తం 184 భూ భారతి దరఖాస్తులు

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 10**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని కందుగుల గ్రామంలో సోమవారం రోజు రెవెన్యూ అధికారుల సదస్సు నిర్వహించారు. భూ భారతి ( ఆర్ ఓ ఆర్ ) ప్రక్రియలో భాగంగా మొత్తం 184 దరఖాస్తులు స్వీకరించబడినట్లు తహశీల్దార్ కనకయ్య తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థుల నుండి వివిధ భూ సంబంధిత సమస్యలు, హక్కుల రిజిస్టర్ దరఖాస్తులను స్వీకరించారు. సత్వరమే ఈ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించనున్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు భూసంబంధిత సేవలు అందించడంలో ఈ సదస్సులు కీలకపాత్ర పోషిస్తున్నాయని తహశీల్దార్ అన్నారు.

# పాఠశాలలకు పుస్తకాలను పంపిణీ చేసిన ఎంఈఓ



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.10) జనసముద్రం న్యూస్**
భూదాన్ పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను మండల విద్యాధికారి పి.ప్రభాకర్ సోమవారం రోజున పంపిణీ చేశారు.1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ నుండి రావడం జరిగింది.ఇట్టి పుస్తకాలను మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు ఎంఈఓ పంపిణీ చేశారు.ఈనెల 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం కానున్నందున అదే రోజున విద్యార్థులకు పుస్తకాలను అందజేయనున్నామని ఎంఈఓ తెలిపారు.అదేవిధంగా నోట్బుక్కులు,యూనిఫార్మ్ కూడా అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటుచేయడం జరుగుతుందని పేర్కొన్నా రు.

# బిర్సా ముండా స్ఫూర్తితో ఆదివాసి హక్కుల రక్షణకై పోరాడాలి

- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 10**
మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివాసి పోరాట యోధుడు బిర్సా ముండా 125వ వర్ధంతి దళిత, గిరిజన, ప్రజా సంఘాల వామపక్ష పార్టీల సారథ్యంలో బిర్సా ముండా వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదటిసారిగా బ్రిటీష్ వలస పాలకుల సామ్రాజ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసింది ఆదివాసి లేనని అందులో ముందు వరుసలో ఉన్నది బిర్సా ముండా అని, భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జల్, జంగిల్, జమీన్ కోసం బిర్సా ముండా ఆదివాసీలందర్నీ ఏకం చేసి ఆదివాసులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఆదివాసి ప్రజల పై జరుగుతున్న అణిచివేత దోపిడీపై బ్రిటిష్ పాలకుల పై తిరుగుబాటు చేసిన గొప్ప వీరుడు అని కొనియాడారు. ఆదివాసులకు అడవిపై, భూమిపై సర్వహక్కులు తమవేనని అజ్ఞానంలో ఉన్న ఆదివాసి సంతాలు, ముండా తెగలకు చైతన్యపరిచి సంతాల్, శివ కాల్ విప్లవాల స్ఫూర్తితో బ్రిటిష్ వాళ్ళను గడగడలాడించిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు, ఆదివాసి వీరుడు భగవాన్ బిర్సా ముండా. ఆయన అతి చిన్న వయసులోనే 25 సంవత్సరాలకే జైల్లోనే దేశ ప్రజల విముక్తి కోసం వీర మరణం పొందిన గొప్ప వీరుడు, అనేక రాష్ట్రాలలో బిర్స ముండను భగవానుగా కొలుస్తారని, బిర్సాముండా స్ఫూర్తితో ఆదివాసుల హక్కుల కోసం, రక్షణ కోసం ఆదివాసుల చట్టాలను కాపాడుటకు అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు, వామపక్షవాదులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి మాస్ లైన్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి,గుజ్జు దేవేందర్ ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుగులోతు హరి నాయక్ జాతీయ కార్యదర్శి, గుగులోత్ భీమా నాయక్ రాష్ట్ర అధ్యక్షులు, రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి న్యాయవాదులు వాసం ఆనంద్, మోహన్ నాయక్ పి మధు పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి, డీబీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు పోలేపాక వెంకన్న, బీఎస్పీ రాష్ట్ర నాయకులు మంద శశి, ఉపాధ్యాయ సంఘం నాయకులు నాగమణి, శంకర్, సుబ్రహ్మణ్యం పాల్గొని బిర్సాముండా చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

# తహసీల్దార్ ఆఫీసులో డిటి కి మెమోరాండం అందజేసిన బి ఆర్ యస్ పార్టీ నాయకులు



**జనసముద్రంన్యూస్ అశ్వరావుపేట**
తహసీల్దార్ కార్యాలయం ముందు బి ఆర్ యస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్టు సాగునీరు కొరకు మరియు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీల అమలు చేయాలనీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు,నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టి, తహశీల్దారుకు వినతి పత్రాన్ని అందజేసారు,ఈ సందర్భంగా బి ఆర్ యస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు ఆరు గ్యారెంటీల అమలు నోచుకోకపోగా, సామాన్య ప్రజలను అష్ట కష్టాలను తెచ్చిపెడుతున్నది. గత సంవత్సరం సీతారామ ప్రాజెక్టు ముఖ్యమంత్రి హంగు ఆర్భాటాలతో వచ్చి ప్రారంభించినారు.కానీ ఇప్పటివరకు సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయుల సూర్య ప్రకాష్ రావు. సత్య వరపు సంపూర్ణ. మోటూరి మోహన్. సోమని రాజా. మోహన్ రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం,టిపిసిసి అధ్యక్షుడి,ఎమ్మెల్యే కుంభం ల చిత్రపటానికి పాలాభిషేకం




**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.10) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోలను నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాబినెట్ లో సామజిక న్యాయం పాటిస్తూ కాబినెట్ విస్తరణ చేసినందుకు గాను రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్ర పటాలకి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి మరియు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అరిగె శ్రీధర్,మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్,మండల కమిటీ జనరల్ సెక్రటరీ ప్రదీప్ గౌడ్,మేడబోయిన వర్మ,దేశం విజయ్,నవీన్,మరియు బీబీనగర్ టౌన్ ప్రెసిడెంట్ ఉప్పలంచి శ్రీకాంత్,నాయకులు దూడల మధు,పంజాల వేణు గౌడ్,పంజాల సందీప్ గౌడ్,సాయికిరణ్,గొలనుకొండ మహేష్,గోసుకొండ మహేష్,కుమార్,పొట్ట శరత్,టంటం రాజు,నాగరాజు,భారత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెల తొమ్మిదో తేదీన గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల అందించిన శాశ్వతదాత వెలుగూరి శేషారావు ధర్మపత్ని భారతి

- శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

**జనసముద్రంన్యూస్, జూన్ 10, పల్నాడు జిల్లా, కారంపూడి**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతి నెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏ ఎన్ ఎం ఎస్ లు, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు వెలుగురు శేషారావు ధర్మపత్ని భారతి, సముద్రాల ప్రకాష్ ధర్మపత్ని రేణుక, గంధం మెహర్ కుమార్ ధర్మపత్ని మేనక, వెలుగురి అశోక్ కుమార్ ధర్మపత్ని శ్వేత సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జి. శ్రీనివాసరెడ్డి, ఈవో కె.కశ్య నాయక్, ఉప ఎంపీపీ గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, జనసేన నాయకులు పాలెపోగు బాబు, పాల్గొన్నారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ









ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత,భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, చింతల శారద, చిన్ని అనంతలక్ష్మి, పల్లా పద్మ, చింతా సుశీల, చింతా రేణుక, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఎం.రమ్య, డాక్టర్ కె.లక్ష్మి మౌనిక, సి హెచ్ ఓ కే. మల్లయ్య, హెచ్.వి. వెంకటమణి, హెల్త్ అసిస్టెంట్ ఎం.లాలు నాయక్ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టెలీకాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రంన్యూస్, జూన్ 10, పల్నాడు జిల్లా, నర్సరావుపేట**




పల్నాడు జిల్లా నరసరావుపేట లోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలను దిశా నిర్దేశం చేసే ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి టెలికాన్ఫరెన్స్ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ , ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు , జిల్లా సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పాల్గొనడం జరిగింది.

# మదనపల్లె ఆరోగ్యవరం వద్ద గోవులను వధించే ముఠాను చూశారా..?



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 10:**

మదనపల్లె ఆరోగ్యవరం వద్ద టిక్కో ఇండ్ల సమీపంలో ఓ కోళ్ల ఫారంలో గోవులను వధిస్తున్న సంగతిని విశ్వ హిందూ పరిషత్, గో సంరక్ష సంగం కలిసి బయట పెట్టారు. ఈ ముఠాలోని వారంతా 15 నుంచి పాతికేళ్ళ లోపు వయసున్న యువకులే కావడం కలకలం రేపుతోంది. గోవులను వధిస్తున్న వారంతా తల, మొండెం, కాళ్ళు, చర్మాలను వేరు చేసి, ఆటోల్లో మాంసాన్ని మదనపల్లెకు యధేక్షగా తరలిస్తూన్న గో హంతకులను గో సంరక్షకులు పట్టించినట్లు సమాచారం. పట్టుబడ్డ వారిని పోలీసులు వదిలేసారని, వాళ్లపై కేసులు కూడా నమోదు చేయలేదని గో సంరక్షకులు ఆరోపించారు. గో హంతకులను వదిలేసి, గో వధను అడ్డుకుని నిరసన తెలిపిన తమపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

# మదనపల్లె గోవదపై స్పందించిన డి.ఎస్.పి

- గోవధ ఘటనపై కేసు నమోదు చేసాం
- కేసు దర్యాప్తులో ఉంది. దోషులకు చట్టపరమైన చర్యలు తప్పవు..



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 10:-**

మదనపల్లె మండలం, సీటీఎం రోడ్డులోని ఆరోగ్య వరం వద్ద ఆదివారం ఓ కోళ్ల ఫారంలో గోవధ జరుగుతోందన్న సమాచారం అందడంతో తమ సిబ్బంది వెళ్లి,11గోవులను రక్షించినట్లు డిఎస్పి మహేంద్ర తెలిపారు. సోమవారం డిఎస్పి మీడియాతో మాట్లాడుతూ.. గోవధపై ఇప్పటికే కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టామన్నారు. పశువుల్ని ఎక్కడి నుంచి తెచ్చారు, ఎవరెవరు ఈఘాతుకానికి వడిగట్టారో దర్యాప్తులో తేల్చి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. కేసు నమోదు చేసినా కూడా ఇష్యూ చేయాలని రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయొద్దని గో సంరక్షణ సమితి తో పాటు వివిధ సంఘాలనూ, నాయకులను కోరారు.

# SSYVN విద్యార్థులకు షైనింగ్ స్టార్ లో చోటు

**జన సముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 10**

పదోతరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యధిక మార్కులు పొందిన చిలమత్తూరు .యాస్.యాస్.వై.వి.యన్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించిన షైనింగ్ స్టార్ కార్యక్రమంలో చోటు దక్కింది. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం కొత్తచెరువు లో నిర్వహించిన షైనింగ్ స్టార్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహకాలను అందజేశారు. 2025 సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ సాయి యేసు విద్యని కేతన పాఠశాల నుంచి రక్షిత రెడ్డి (589),హర్షిత రెడ్డి ( 585), నందిని ( 376) ఉత్తమ ప్రతిభ కనబరిచి



మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ వినూత్నంగా చేపట్టిన షైనింగ్ స్టార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి పాఠశాల తరఫున పై విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. దాంతో వారిని విద్యాశాఖ అధికారులు అభినందిస్తూ ఒక్కొక్క విద్యార్థికి రూ. 20వేల రూపాయలను ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకువచ్చిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు.

# సమాజంలో మార్పు తెచ్చేందుకే ‘పి.4’ ప్రవేశపెట్టాం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.10.**

గుడివాడ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు అధికారులు...పి.4 సభ్యులతో సమావేశమైన ఎమ్మెల్యే పేదరికం లేని సమాజ నిర్మాణమే కూటమి ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే రాము గుడివాడ నియోజకవర్గంలో పి.4తో సత్ఫలితాలు సాధిస్తాం.... పేదరికలేని సమాజం నిర్మాణమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి.4లో సేవా తత్పరులు, పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ ఎండిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గుడివాడ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ను సీఎం చంద్రబాబు సోమవారం మధ్యాహ్నం వర్చువల్ గా ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే రాము మరియు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలనకు పి.4 ద్వారా చేయనున్న కార్యక్రమాలను సీఎం చంద్రబాబు వివరించారు. అనంతరం అధికారులు మరియు పి.4 సభ్యులతో ఎమ్మెల్యే రాము సమావేశం







అయ్యారు.నియోజకవర్గ అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, సహజ వనరులపై దృష్టి, పేదరిక నిర్మూలనకు చేయనున్న కార్యక్రమాలపై సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. గుడివాడ నియోజకవర్గంలో పి.4 సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గంలోని బంగారు కుటుంబాల గుర్తింపుతో పాటుగా.... పి.4లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవ్వాలనుకునే ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు మరియు ఔత్సాహకులను గుర్తించాలన్నారు.13వ తేదీన నిర్వహించనున్న సమావేశం నాటికి పూర్తిస్థాయి నివేదికల సిద్ధం చేయాలని యంత్రాంగానికి ఎమ్మెల్యే రాము సూచించారు.

**అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..**

సమాజంలో మార్పు తెచ్చేందుకే పీ-4 విధానం తీసుకొచ్చామన్నారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్ తో పి.4 విధానాన్ని తీసుకొచ్చిన చంద్రబాబు ఆలోచన ఎంతో గొప్పదన్నారు.సీఎం చంద్రబాబు విజినరీ వల్ల, వచ్చిన సత్ఫలితాలను మనందరం ప్రత్యక్షంగా చూసామని, ఇప్పుడు ఆయన ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ.4లో భాగస్వామ్యం కావడం గర్వకారణం అన్నారు. మనందరం కలిసికట్టుగా సమన్వయంతో ముందుకు సాగితే గుడివాడ నియోజకవర్గంలో అద్భుతాలు సాధించవచ్చన్నారు.పి.4 అందించే సత్ఫలితాలు ఎందరో కుటుంబాల్లో వెలుగులు నింపడం ఖాయమని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.చంద్రబాబు పి.4 కార్యక్రమం ద్వారా నాలో ఎన్నో ఆలోచనలు మొలకెత్తాయని , త్వరలో అధికారులతో నిర్వహించే సమావేశంలో వాటిని ఆచరణలో పెడతానని ఎమ్మెల్యే రాము అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం, తాసిల్దార్ రామకోటేశ్వరరావు, ఎండిఓ విష్ణు ప్రసాద్, రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, పి ఫోర్ సభ్యులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యం.ఎల్.ఏ.బాలకృష్ణ ఆదేశాలతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా బాలయ్య వ్యక్తి గత కార్యదర్శి వీరయ్య









హిందూపురం నియోజకవర్గం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో చిలమత్తూరు మండలం, టేకులోడు గ్రామ పంచాయతీలోని ఆరుమాకులపల్లి, నల్ల బొమ్మనపల్లి గ్రామంలో శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య,చేతుల మీదుగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజమ్మ, బయప్పరెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి, యాస్.సి సెల్ఫ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహులు, బాలాజీ, అంజనప్ప,అశ్వర్థప్ప, నందీశ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాక్షి పత్రిక, సాక్షి టీవీ మూసివేయాలంటూ టీడీపీ ర్యాలీ



**జనసముద్రంన్యూస్, జూన్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల**

గత 2రోజుల క్రితం సాక్షి మీడియాలో అమరావతి రాజధాని మహిళల శీల హననం గురించి మాట్లాడటం జరిగింది. ఇటువంటి సాక్షి ఛానెల్ ను, సాక్షి పత్రికను తక్షణమే మూసివేయాలంటూ 10-6-2025 మంగళవారం సాయంత్రం 4 గం. లకు వేంకటేశ్వర హాల్ సెంటర్ వద్ద నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించటం జరుగుతుంది. కావున టీడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అందరూ పాల్గొనాలని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు, మాచర్ల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి-3 కొమెర దుర్గారావు కోరుతున్నారు.

# జిల్లా స్థాయి షైనింగ్ స్టార్ అవార్డుకు భువన విద్యా శ్రీ ఎంపిక

**జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి జూన్ 9**

ఏలూరు జిల్లాలో ప్రతిభ గల విద్యార్థులకు పురస్కారాలివ్వడానికి నిర్వహించిన “షైనింగ్ స్టార్ అవార్డుల ప్రదానోత్సవం”లో జీలుగుమిల్లి మండలం దర్భగూడెంలోని సెయింట్ పీటర్ అండ్ పౌల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థినీ సిహెచ్. భువన విద్యా శ్రీ జిల్లా స్థాయిలో ఎంపికై విశిష్ట గౌరవాన్ని సొంతం చేసుకుంది. విద్యా రంగంలో ప్రతిభ చూపిన విద్యార్థుల్ని గుర్తించి ప్రోత్సహించేందుకు ఇచ్చే ఈ అవార్డు ద్వారా ఆమెకు కలెక్టర్ చేతుల మీదగా సర్టిఫికెట్, మెడల్ ?20,000 నగదు బహుమతి అందజేశారు. ఈ పురస్కారం అందుకున్న సందర్భంలో భువన విద్యా శ్రీ ను స్కూల్ ప్రిన్సిపాల్ అమల కుమారి గారు, ఉపాధ్యాయ వర్గం మరియు సిబ్బంది హర్షాతిరేకాలతో అభినందించారు. భువన విద్యా శ్రీ ఎంతో కృషి, నిబద్ధతతో చదువు పట్ల ఆసక్తి



చూపడంతో పాటు స్కూల్ గౌరవాన్ని రాష్ట్ర స్థాయిలో చాటిందని వారు ప్రశంసించారు. ఇది మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ఏలూరులోని సి ఆర్ ఆర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మనోహర్, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్ ఘంటా పద్మశ్రీ, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీకృష్ణ, ఏలూరు డి సి సి బి చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీచైతన్య విద్యార్థులకు ప్రభుత్వ ప్రతిభా పురస్కారాలు

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూన్ 9**



మార్చి నెలలో జరిగిన2024-2025 పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన స్థానిక చింతలపూడి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు వి .హర్షిత రాణి, సిహెచ్ .గాయత్రి, ఎం .సంధ్య, జే .వేదశ్రీ ఎస్ .ఎస్. సి 2025 షైనింగ్ స్టార్స్ పేరిట స్థానిక సార్ సీఆర్ రెడ్డి కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ,జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి వెంకట లక్ష్మమ్మ, ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ,తదితర నాయకులు చేతుల మీదుగా ఒక్కొక్కరు 20000 రూపాయలు చెక్కు ప్రశంసా పత్రాలు మరియు పథకాలతో సత్కరించబడింది .శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయపరంపరను మరోసారి చాటి చెప్పారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎమ్. వరలక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల %గూ+వీ% పార్థసారథి రీజినల్ ఇంచార్జ్ ఉదయభాస్కర్ , కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ఏవో రవీంద్ర ,అకాడమిక్ డీన్ ఎన్ చెన్నకేశవ , సి బ్యాచ్ ఇంచార్జ.

# సాక్షి టీవీ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అరెస్ట్

**జనసముద్రంన్యూస్, జూన్ 10**
తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసు రిజిస్టర్ అయ్యింది. వెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు చేరుకుని ఈరోజు ఉదయం ఆయన నివాసంలోనే కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో కొమ్మినేనిని అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడకు తరలిస్తున్నారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావు, జర్నలిస్టు కృష్ణం రాజుపై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల క్రితం సాక్షి ఛానెల్‌లో జరిగిన డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణం రాజు.. అమరావతి దేవతల రాజధాని కాదు వేశ్యల రాజధాని అంటూ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి. మహిళా సంఘాలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు, వివిధ పార్టీలకు చెందిన నేతలు ఈ వ్యాఖ్యలను ఖండించారు. మహిళలను కించపరిచిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో పాటు ర్యాలీలు



నిర్వహించారు. పలు పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదులు చేశారు. దీంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా రాజధాని అమరావతిలోని మహిళలు ఈ వ్యాఖ్యలు చేసిన రోజే పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. వెంటనే కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజు ఇరువురిని అరెస్ట్ చేయాలంటూ తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్ట్ కృష్ణం రాజు చేసిన వ్యాఖ్యలను సమర్థించే విధంగా కొమ్మినేని మాట్లాడారని రాజధాని మహిళలు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీన్ని పరిశీలించిన పోలీసులు.. సాక్షి ఛానల్‌లో వచ్చిన డిబేట్‌ను కూడా పరిశీలించారు. అనంతరం కేసును నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంతో పాటు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అన్నీ కూడా నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంతో వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న (ఆదివారం) సాయంత్రం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసు రిజిస్టర్ అయ్యింది. వెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు చేరుకుని సోమవారం ఉదయం ఆయన నివాసంలోనే కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆపై హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలిస్తున్న పోలీసులు.. అక్కడి నుంచి తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లనున్నారు. అనంతరం గుంటూరు కోర్టు లేదా, మంగళగిరి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా కూడా అనేక మంది మహిళా సంఘాలు, వివిధ రాజకీపక్షాలకు అనుబంధంగా ఉన్న మహిళా సంఘాలు, రాజకీయ పక్షాల నేతలు పెద్ద ఎత్తున ఈ వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అమరావతి మహిళపై వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పార్వతీపురం మన్యం జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటన షెడ్యూల్

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్**
**ఏ.హరి,జూన్10:**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పార్వతీపురం మన్యం జిల్లాలో అధికారిక టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం పాల్గొన్నారు వివరాలు ఇలా ఉన్నాయి సోమవారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నుండి మంత్రి నారా లోకేష్ బయలుదేరి ఫ్లైట్ ద్వారా ఈ ప్రపంచంలో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ ఉదయం 8:30 గంటలకు రోడ్ మార్గాన చేరుకున్నారు బయలుదేరి ఉదయం 11 గంటలకు పార్వతీపురం జిల్లా కేంద్రంలోని రాయల్ కన్వెన్షన్ లో జరిగే స్టార్ అవార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నున్నారు 11 గంటల నుండి 1.30 గంటల వరకు అక్కడ జరిగే జిల్లాస్థాయి అవార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు అనంతరం పార్వతీపురం మండలంలోని చిన బండపల్లి గ్రామం వద్ద పార్వతీపురం నియోజవర్గం



టిడిపి క్రియాశీలక నేతలతో సమావేశంలో సాయంత్రం మూడు గంటల నుండి 7 గంటల వరకు పాల్గొంటారు మీటింగ్ అనంతరం ఏడు గంటలకు చిన బొండుపల్లి బయలుదేరి రాత్రి 8 గంటలకు విశాఖపట్నం లో నీ రామ్ నగర్ లోని ఎన్టీఆర్ భవన్ కు చేరుకొని అక్కడ రాత్రి బస్సు చేస్తారు మంగళవారం నాడు మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరి విశాఖపట్నం ఎయిర్పోర్ట్ చేరుకొని అక్కడి నుండి విజయవాడ ఫ్లైట్లో లో వెళ్లి సాయంత్రం మూడు గంటల పదిహేను నిమిషాలకు ఉండవల్లిలో మంత్రి రెసిడెన్సీ కు చేరుకుంటారని రాష్ట్ర ఇంటెలిజెన్సీ అదనపు డిజిపి విడుదల చేసిన మెసేజ్ ద్వారా తెలిసింది ఇదే మంత్రి లోకేష్ టూర్ ప్రోగ్రాఅని జిల్లా అధికారులు నిర్ధారించారు ఇదేలా ఉండగా రోడ్డు మార్గము ద్వారా కాకుండా విశాఖపట్నం నుండి పార్వతీపురం లో చేసే అవకాశాలు ఉన్నాయని టిడిపి నేతల మాటల ద్వారా తెలియజేస్తున్నారు రీ వై జ టూర్ ప్రోగ్రాం ఆదివారం రాత్రి నాటికి వచ్చే అవకాశాలు ఉన్నాయని వారు తెలియజేస్తున్నారు ఏదేమైనా పార్వతీపురం మన్యం జిల్లాలో మంత్రి నారా లోకేష్ రెండు చోట్ల కార్యక్రమాలన ఖరారు కావడంతో అటు అధికారులు ఇటు ప్రజా ప్రతినిధులు ఏర్పాట్లు చేయడంలో గత రెండు రోజుల నుండి నిమగ్నం అయ్యారు అయ్యారు ఎటువంటి అహం చ నీయా సంఘటనలో చోటు చేసుకోకుండా విజయవంతం చేసేందుకు యంత్రాంగం ప్రజా ప్రతినిధులు నిరంతరం శ్రమిస్తున్నారు.

# భగవాన్ బిర్సా ముండా కు ఘన నివాళులు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 09**
లిఅల్లూరి జిల్లా, హుకుంపేట గిరిజన స్వాతంత్ర సమర యోధులు భగవాన్ బిర్స ముండా గారి వర్ధంతి సందర్భంగా సోమవారం హుకుంపేట మండలం, మఠం పంచాయతీ సచివాలయం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు, మఠం పంచాయతీ సర్పంచ్ శ్రీ మతి మఠం శాంత కుమారి , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు భగవాన్ బిర్స ముండా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసు లోనే ప్రాణ త్యాగం చేసిన మహాను బావుడు, గిరిజన ఆరాధ్య దైవం భగవాన్ బిర్స ముండా అని వారు పేర్కొన్నారు,గిరిజన సంస్కృతి



పరిరక్షణ,గిరిజన ప్రజల చైతన్యానికి ఆయన ఎనలేని కృషి చేసారని, ఆంగ్లేయులకు ముచ్చేమటలు పట్టించిన వీరుడు బిర్స ముండా అన్నారు, ఆయన జయంతి అయిన నవంబర్ 15 ను కేంద్రం లోని శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వం లోని భారత ప్రభుత్వం జన(గిరిజన) జాతీయ గౌరవ దివాస్ గా యేటా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు, జన జాతి న్యాయ మహా అభియాన్ కార్యక్రమం లో భాగంగా గిరిజన ప్రాంత సర్వో ముఖా భివృద్ధి కి కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తూ గిరిజన గ్రామాల్లో పక్కా గృహాలు, ఇంటింటికి మంచినీరు, సీసీ రోడ్లు, తారు రోడ్లు, విద్యుత్, వైద్య, విద్య సదుపాయలు కల్పిస్తుందన్నారు,భగవాన్ బిర్స ముండా ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ కృష్ణ, బీజేపీ జిల్లా కోశాధికారి కొర్ర ఆనంద్,పిసా కమిటీ ఉపాధ్యక్షులు అల్లంగి నారాయణ, సచివాలయం సిబ్బంది సత్యవతి, మోహిని, రామ్, శైలజ, వెలుగు సిబ్బంది కొండ బాబు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# 25 లక్షల రూపాయలతో తాగునీటి పైప్లైన్

- **భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్**

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 10**
శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో హిందూపురం పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పలు వార్డుల్లో నీటి



పైప్లైన్ సమస్య ఉండడంతో సమస్య పరిష్కారం కోసం 25 లక్షల రూపాయలతో పైప్ లైన్ ఏర్పాటు చేయనున్నారు ఈ సందర్భంగా 14వ వార్డు హౌసింగ్ బోర్డ్ నందు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సీనియర్ నాయకులు నాగరాజులు మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీటి సమస్య కోసం పైప్లైన్ ఏర్పాటు చేయనున్నామని శాసనసభ్యులు పద్మభూషణ్ బాలకృష్ణ సహకారం చొరవతో పట్టణానికి 136 కోట్ల రూపాయలతో నూతన పైపులైను ఓవర్ హెడ్ ట్యాంకులు త్వరలోనే నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్ల డ్రైనేజీల నిర్మాణ పనులు కూడా జరుగుతుందని ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ జనార్ధన్ స్థానిక నాయకులు చలపతి లింగారెడ్డి కాలవ రఘు,రాజేష్ బసప్ప సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సాక్షి యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి : మేకపోతుల శ్రీనివాసరెడ్డి

**జనసముద్రంన్యూస్, జూన్ 10, మాచర్ల**
ఏపీ రాజధాని అమరావతి ప్రాంత మహిళలను కించపరిచేలా మాట్లాడిన సాక్షి టీవీ విశ్లేషకుడు కొమ్మినేని, పరారీలో ఉన్న కృష్ణారెడ్డి తోపాటు సాక్షి యాజమాన్యంపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ మాచర్ల ఏరియా సెక్రెటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రమంతా అమరావతిని దేవతల రాజధానిగా కొలుస్తున్న తరుణంలో ఉద్దేశపూర్వకంగా సాక్షి టీవీలో రాజధాని మహిళలను కించపరుస్తూ వేశ్యల రాజధాని అని వర్ణించటం దుర్మార్గమన్నారు. జరిగిన వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ సమాజాన్ని మేలు కొల్పాల్సిన



మీడియాలో ఇలాంటి దుర్మార్గమైన విశ్లేషణలు చేస్తే ప్రజలు సహించరన్నారు. రాజకీయ విమర్శలు సహజమే కానీ స్త్రీ జాతిని అవమానపరిచేలా మాట్లాడిన వారిపై ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి జరిగిన తప్పు పై ఖండించాల్సింది పోయి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు దిగిన ప్రజలపై సంకరజాతికి చెందిన వాళ్లే ఇలా నిరసనలు చేపడతారంటూ మాట్లాడటంలో అర్థం లేదన్నారు. గత వైసిపి పాలనలో పార్టీ నాయకులంతా అదుపుతప్పి మాట్లాడి 11 సీట్లకు పరిమితమైన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఇంత జరిగినా మాజీ సీఎం వైయస్ జగన్ నోరు విప్పకపో వడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్ట పరిధిలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆశ్రమం లో దేవేంద్ర కుమార్ పుట్టినరోజు వేడుకలు ప్రత్యేక అన్నదానం

- **నేడు 10-06-2025**

**ఓబులవారిపల్లి జన సముద్రం, న్యూస్ జూన్ 10**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బోటు మీద పల్లె గ్రామపంచాయతీ కాకర్లవారిపల్లె వాస్తవ్యులు సన్నపు నేని రమాదేవి సన్నపునేని సుబ్రమణ్యం దంపతుల ముద్దుల కుమారుడు సన్నపునేని దేవేంద్ర కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఓబులవారిపల్లి మండలంలోని జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం అప్పారావు



సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు నేడు 10.06.25 న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఓయో వృద్ధ మహిళలకు వయోవృద్ధ పురుషులకు దివ్యాంగ మహిళలకు దివ్యాంగ పురుషులకు బాల బాలికలకు సన్నపునేని దేవేంద్ర కుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్న సంతర్పణం ఏర్పాటు చేస్తూ అంతకుముందు చిన్నారుల మధ్యన వృద్ధుల మధ్యన కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నట్లు సన్నపు నేని వారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ఒక ప్రత్యేక ప్రకటనలో పత్రికా రంగానికి తెలిపారు.
మరిన్ని వివరాలకు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755, 7386101853 ,9440883354, 9030068619.

# యోగ పై అవగాహన ర్యాలీ

**జనసముద్రంన్యూస్, జూన్ 10, మాచర్ల**
11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ని పురస్కరించుకొని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి .వేణు బాబు ఆధ్వర్యంలో 09 .06 .2025 సోమవారం ఉదయం 9 గంటలకు యోగ పై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు మాచర్ల మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రతిరోజు మున్సిపల్ ఆఫీసులో ఉదయం 6:30 నుండి 7:30 వరకు యోగా నేర్పుతున్న స్వామి వివేకనంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరగబోవు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యోగాంధ్ర 2025 ను జయప్రదం చేయాలని, విశాఖపట్నంలో జరగబోయే కార్యక్రమానికి 5 లక్షల





మందితో ప్రపంచంలోనే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పాలని మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. అంతేకాకుండా యోగాను ప్రతి ఒక్క ఇంటికి కే కాకుండా ప్రతి వ్యక్తికి కూడా అందేలా మనమందరం కృషి చేయాలని గోవింద రెడ్డి తెలిపారు. అంతేకాకుండా జూన్ 21 వరకు ప్రతిరోజు యోగ పై ఏదో ఒక రకమైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలను జాగృతం చేస్తున్నామని తెలిపారు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగ 2025ను గట్టి సంకల్పంతో ప్రతి ఒక్కరు భావి తరాల వారికి అందించాలనే సంకల్పంతో పని చేయాలని పిలుపునిచ్చారు . మాచర్ల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంగయ్య గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రెండు కోట్ల మందిని యోగాలో పాల్గొనే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో దాదాపు పది లక్షల మందికి యోగా సర్టిఫికెట్స్ ను ఇచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రతిరోజు మాచర్ల మున్సిపల్ ఆఫీస్ లో జరిగే యోగ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీనివాస మహల్ దగ్గర నుండి ర్యాలీ ప్రారంభమై బస్టాండ్ సెంటర్ వరకు వెళ్లి అక్కడ మానవహారంగా ఏర్పడి వక్తల ప్రసంగంతో ర్యాలీని ముగించారు. ఈ కార్యక్రమంలో మెప్మా రాజశేఖర్, మున్సిపల్ ఆర్పీలు, సచివాలయ సిబ్బంది అనేకమంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యోగా ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంగయ్య అభినందనలు తెలియజేశారు.

## రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వెంటనే అమలు చేయాలి

**జనసముద్రం న్యూస్ జూన్10:-**
పుల్లలచెరువు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గురునాథం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డిప్యూటీ తాసిల్దార్ కె కిరణ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురునాధం మాట్లాడుతూ రైతులకు, భూమిలేని కౌలురైతులకు తక్షణమే" అన్నదాత సుఖీభవ పథకం" కింద పెట్టుబడిసాయం అందించాలన్నారు. 90 శాతం సబ్సిడీతో నాణ్యత కలిగిన అన్నిరకాల పంటల విత్తనాలు అందించాలన్నారు. ప్రతి ఏడాది పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో పెట్టుకొని "స్కేల్ ఆఫ్



ఫైనాన్స్" పెంచి రూ. 5లక్షల వరకు పంట రుణాలు అందించాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" నిబంధనల ప్రకారం రూ. 2 లక్షల వరకు ఎటువంటి హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు ఇవ్వాలన్నారు. కౌలు రైతుల రక్షణ, సంక్షేమం కోసం సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలన్నారు. దశాబ్దాలుగా వినియోగంలో ఉన్న ప్రాజెక్టులు, రిజర్వాయర్లు. ప్రధాన కాలువలు, పంటకాల్వల మరమ్మతులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు. వరి తదితర పంటలకు ప్రక్క రాష్ట్రాలవలే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లించాలన్నారు. సామాయల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడాన్ని కేంద్ర ప్రభుత్వం పునః సమీక్షించాలి. ఫ్రూట్ జ్యూస్ పై కేంద్ర ప్రభుత్వం విధించిన 40శాతం జి.యస్.టి.ని. రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నీలబోయిన శ్రీను నారాయణ తదితరులు , రైతులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత





**జనసముద్రం న్యూస్ భీమారం జూన్ 10:**
అక్రమంగా తరలిస్తున్న 35 గోవులను పట్టుకున్నట్టు భీమారం ఎస్సై కే శ్వేత తెలిపారు, భీమారం ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ మహారాష్ట్ర నుండి గోవులను లారీలో అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రోజున భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి పై వాహనాలను తనిఖీ చేస్తుండగా లారీ అనుమానాస్పదంగా కనబడగా ఆ యొక్క లారీ ఆపి చూడగా అందులో 35 గోవులు ఉన్నాయని. లారీ డ్రైవర్ పారిపోయే ప్రయత్నం చేయగా అతనిని పట్టుకొని విచారించగా అతని పేరు రుక్సాఖా అని తెలిపాడని మహారాష్ట్ర నుండి జగిత్యాల జిల్లాలోని( రాజారాం పల్లి) తరలిస్తున్నామని లారీ యజమాని పేరు పంకజ్ గోపాల్ సింగ్ రాజ్ పుత్ అని, లారీలో తరలిస్తున్న గోవులకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేనందున లారీలో గోవులను తరలిస్తున్న డ్రైవర్ ఓనర్ పై కేసు నమోదు చేసినట్టు, భీమారం పశు వైద్యాధికారి డాక్టర్ రాకేష్ శర్మ పంచనామా చేశారని గోవులను శివలింగాపూర్ గోశాలకు తరలించడం జరిగింద ని ఎస్సై కే. శ్వేత తెలిపారు

## భూ సమస్యలున్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 10:**



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం, గార్ల, డోర్నకల్, మండలలు గొల్లచర్ల, ములుకనూరు, కొత్తపేట, లలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయన సందర్శించారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం లో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ కు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, జూన్ 20 వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాన్నారు,
గతంలో తమ పరిధిలో లేని అనేక సమస్యలకు ఈ కొత్త చట్టంలో అనేక మార్గాలు ఉన్నాయని తెలిపారు
సులభంగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిధిలో పరిష్కరించడం కోసం ప్రవేశపెట్టి మొదటిసారి పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదస్సులు జరుగుతూ ఉన్నాయనీ,జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామలలో షెడ్యూలు ప్రకారం ముందస్తుగా సమచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు, కలెక్టర్ వెంట స్థానిక తాహసిల్దార్లు, నాగరాజు, ఇమ్మానియేల్, శారద, తదితరులు ఉన్నారు.

## వన్ టైం సెటిల్మెంట్

**జనసముద్రం న్యూస్, భీమారం జూన్ 10:**
భీమవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో రుణాలు తీసుకుని చెల్లించని మొండి బకాయి దారులు ఈనెల 14 వ తేదీన జరగనున్న నేషనల్ లోక్ అదాలత్ ను వినియోగించుకొని రుణ విముక్తులు కావాలని భీమారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యనిర్వాహక అధికారి జి. సుబ్బారెడ్డి తెలిపారు.
పంట రుణాలు పొందిన రైతు ఖాతాదారులు సక్రమంగా రుణాలు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని
సంవత్సరంలోపు క్రాప్ రెన్యువల్ చేసుకున్న రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీకి అర్హులు అవుతారని రైతులు ఖాతాదారులు బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు

## స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి దర్గా ఈదుల పూసపల్లి హజ్రత్ సయ్యద్ ఇమామ్ షావలి గందోత్సవ




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 10:**
మహబూబబాద్ పట్టణ పరిధిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి దర్గా ఈదుల పూసపల్లి హజ్రత్ సయ్యద్ ఇమామ్ షావలి గందోత్సవ హజ్రత్ సయ్యద్ ఇమామ్ ఏ షావలి రహమతుల్లా అలే గంధోత్సవాలు ఆనవాయితీగా బక్రీద్ పండుగ మరుసటి రోజు గందోత్సవాలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమాన్ని మహబూబాబాద్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి ఫాతిహా కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమము స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తాసిల్దార్ కార్యాలయం నుండి ఊరేగింపుతో తెల్లవారుజామున ఈదుల పూసపల్లి దర్గా చేరుకొని ఈ ఇమామ షావలి కి గంధ లేపనం చేసి పూల చాదర్ తో అలంకరించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మత పెద్దలు మౌలానా సైద్ అహ్మద్ రిస్వి , మెహబూబియా మస్జిద్ ఫేష్ఇమామ్ అబ్దుల్ హమీద్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హారన్ ఖలీల్, జమీల్ టిఆర్ఎస్ నాయకులు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి షేఖ్.ముబీన్ అహ్మద్ నజమన్ కమిటీ కంకరపాడు యూత్ నవ జవాన్ కమిటీ సభ్యులు యాకూబ్ పాష రియాజ్ తదితరులు పాల్గొన్నారు కుల మతాల కతీతంగా వుర్సు ఉత్సవాలు లో అందరూ రోజు కూర్చోవాలు జరుపుకుంటారు.

## గంగమ్మ తల్లి జాతర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 10**



మహబూబాబాద్ నియోజకవర్గం మండలం, మల్యాల గ్రామంలో గంగమ్మ తల్లి జాతర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.
ముందుగా జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, తెలుగు తమ్ముళ్లు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. సకాలంలో వర్షాలు బాగా కురిసి, ప్రతి ఒక్కరినీ అమ్మవారు చల్లగా చూడాలన్నారు.
ఈకార్యక్రమంలోజిల్లానాయకులు,మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు



**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 10:**
తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా నూతనంగా నియామకమైన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ని చెన్నూర్ యువజన కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు హరికృష్ణ యాదవ్, మీసాల అశోక్, గడ్డం శివ సాయి గౌడ్, అభి పాల్గొన్నారు

# దళితులపై దాడులను అరికట్టాలి

- ముఖ్యమంత్రి సొంత జిల్లాలో దళితులపై దాడులు...
- రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అయిన దళితులపై దాడులు.
- ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు.




**జనసముద్రం న్యూస్ జూన్ 10 ఎల్కతుర్తి మండలం:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లాలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో బొంకూరి రాజు అన్నారు. తాండూరు ప్రాంతంలోని బెల్కటూర్ గ్రామంలో దళితుల ఇంట్లో పెళ్లి జరిగిన అనంతరం సాయంత్రం ఊరేగింపు కార్యక్రమాన్ని గ్రామంలోని అగ్రవర్ణాలు కుల వివక్షతో అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ సొంత గ్రామం కావడం అత్యంత శోచనీయమన్నారు, ఆ గ్రామం నుండి రాష్ట్ర శాసనసభ స్పీకర్ స్థానంలో ఒక దళితుడు ఉన్నప్పటికీ ఆ గ్రామంలో మాత్రం కుల వివక్ష పోవడం లేదన్నారు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ దళితులపై అణిచివేత తగ్గడం లేదు ప్రభుత్వాలు దళితుల హక్కులను అమలు చేయడంలో విఫలమవుతున్నాయి దళితుల రక్షణకై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలు వచ్చినప్పటికీ అగ్రవర్ణ పాలకవర్గాల మూలంగా చట్టాలు నిష్పక్షపాతంగా అమలు కావడం లేదన్నారు దళితుల ఇంట్లో సంబరాలు చేసుకోవాలన్న భయపడాల్సిన పరిస్థితి వస్తుంది బెల్కటూరులో దళితులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించి గ్రామ గ్రామాన కుల నిర్మూలనకై చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు

## ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించండి -అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.10)జనసముద్రం న్యూస్ :**
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులను జాప్యంలేకుండాపరిశీలించి,సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్‌రెడ్డిసంబంధితఅధికారులకుఆదేశించారు. సోమవారం రోజున మేడ్చల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను అదనపు కలెక్టర్,డిఆర్ఓ హరిప్రియతో కలిసి స్వీకరించారు.మొత్తం 70 దరఖాస్తులను ఈ సందర్భంగా స్వీకరించిన అధికారులు వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యలు పరిష్కరించాలనే ఆశతో మన వద్దకు వస్తున్నారు.వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.దరఖాస్తుల పరిశీలనలో జాప్యం జరగకూడదని తిరస్కరించే దరఖాస్తుల విషయంలో దాని కారణాన్ని అర్జీదారులకు వివరంగా తెలియజేయాల్సిందిగా అధికారులకు సూచించారు.అలాగే, దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన కార్యక్రమం

- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.
- 6 గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజల్లో సంతోషాన్ని నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్షం.
- హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య.



**జనసముద్రం న్యూస్ జూన్ 10 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండలంలోని వల్బపూర్ గ్రామంలో పడిదల బతుకమ్మకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా సోమవారం వారికి ముగ్గు పోయడం జరిగింది, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి,ఎర్రోళ్ల చైతన్య, మాట్లాడుతూ పేదల కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు,పొన్నం ప్రభాకర్ కృషి వలనే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు, ఈ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల్లో సంతోషాన్ని నింపడమే తమ ఆశయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ, సుమన్ గౌడ్, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు, పడిదలా బతుకమ్మ, రాజేశ్వరరావు,స్వామి రావు, ఇంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు,అంబాల రమేష్,గొర్రె శ్రీనివాస్, వల్బాపూర్, గ్రామ కార్యదర్శి,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి లో అన్ని శాఖల అధికారులతో యోగాంధ్ర కార్యక్రమం




**లక్కిరెడ్డిపల్లి : జనసముద్రం న్యూస్ జూన్ 10**
ప్రతిరోజు యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని ఎంపీడీవో ఉషారాణి పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగ సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో అన్ని శాఖల అధికారులతో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ ప్రతిరోజు ప్రాణాయం , యోగాసనాలు చేయడం వల్ల శరీరం ఎంతో ఉల్లాసంగా ఉండడంతో పాటు ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. యోగా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ నిత్య సాధనగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా బాలుర ఉన్నత పాఠశాల వరకు అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడివో ఉషారాణి, తాసిల్దారు శ్రీనివాసులు, ఎంఈఓ చక్రి నాయక్, సిడిపిఓ పద్మావతమ్మ తో పాటు అన్ని శాఖల అధికారులు , పంచాయతీ సెక్రెటరీలు , సచివాలయ సిబ్బంది , అంగన్వాడీ కార్యకర్తలు , ఆశా వర్కర్లు , ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

## అదనపు కట్నం కోసం వేధింపులు. భర్త అత్తింటి వారి పై కేసు నమోదు చేసిన జమ్మికుంట (టౌన్) సి.ఐ.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:10 జూన్**
తేదీ: 9- 6- 2025 రోజున ఫిర్యాది నంగి వనిత భర్త: శరత్ కుమార్ గ్రామం: నాగంపేట అను ఆమెకి 10 సంవత్సరాల క్రితం వివాహం జరగగా వివాహ సమయంలో ఇవ్వవలసిన కట్న కానుకలు ఇచ్చినారు అని తర్వాత తన భర్త అయిన 1.నంగి శరత్ కుమార్ ఇద్దరు ఆడపిల్లలు పుట్టడంతో అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని మరియు తన అత్త అయిన 2.నంగి తిరుపతమ్మ భర్త: కొమురయ్య మరియు ఆడపడుచు 3.బైరి సరిత భర్త: రవీందర్ మరియు ఆడపడుచు భర్త అయిన 4 బైరి రవీందర్ మరియు రెండో ఆడపడుచు అయిన 5 జంగిలి సమంత భర్త: రాజేశ్వర్ మరియు ఆడపడుచు భర్త ఆయన 6 జంగిలి రాజేశ్వరరావు అను వారందరూ కలిసి తనని అదనపు కట్నం కోసం వేధిస్తూ ఇద్దరు ఆడపిల్లలు పుట్టారని హింసిస్తున్నారని తెలుపగా వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. యస్. రామకృష్ణ తెలిపారు.

## అనంతపురం యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కురుబ ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక



**జనసముద్రం న్యూస్ ,**
**జూన్ 10,అనంతపురం జిల్లా:**
ఈ రోజు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కురుబ సంఘంఅధ్యక్షులుజబ్బల శ్రీనివాసులు అలాగే యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటమయ్య గారు జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులకు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క కురుబ సోదర సోదరీమణులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు భవిష్యత్తులో జిల్లాలో ఉన్నటువంటి కురుబలు అన్ని మండలాల్లో కమిటీలు వేసి మన యొక్క కురుబ యువజన సంఘాన్ని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్న.

## ఘట్కేసర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా పోలు భాస్కర్ నియామకం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.10)జనసముద్రంన్యూస్ :**
ఘట్కేసర్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా పోలు భాస్కర్ ను నియమించినట్లు ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.
ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎంపీకి,జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్ లకు భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని సీనియర్లతో సహా అందరిని కలుపుకొని బూతు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కటికల బాలకృష్ణ





**జనసముద్రంన్యూస్, జూన్ 10, పల్నాడు జిల్లా, కారంపూడి :**
సినీ హీరో నందమూరి బాలకృష్ణ కు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ తన హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాగే బాలకృష్ణ సినీ పరిశ్రమ లో తన రికార్డులను నమోదు చేస్తూ , ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## సెవెన్ లేయర్స్ యూనిసెక్స్ సెలూన్,ట్రైనింగ్ అకాడమీ ప్రారంభోత్సవం

### -ముఖ్యఅతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.10) జనసముద్రం న్యూస్**



నారపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన సెవెన్ లేయర్స్ యూనిసెక్స్ సెలూన్ మరియు ట్రైనింగ్ అకాడమీ ప్రారబోత్సవ కార్యక్రమంలో యాజమాన్యం వీరేష్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిధిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.తుంగతుర్తి రవి యాజమాన్యం సభ్యులకుశభాకాంక్షలుతెలియజేసి,అందరికిఅందుబాటు లో ఉండే రేట్లతో నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు.

ఈకార్యక్రమంలో కిషోర్,సతీశ్వర్ రెడ్డి,శ్రీకాంత్,విజయ్, శ్రీనివాస్,బంటి మరియు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్ర నేతలను కలిసిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 10:**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణలో నూతనంగా రాష్ట్ర మంత్రిగా నియామకమైన గడ్డం వివేక్ వెంకటస్వామి. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ. కుటుంబ సభ్యులతో కలసిసోమవారం రోజునఢిల్లీలోకాంగ్రెస్పార్టీజాతీయఅధ్యక్షుడుమల్లికార్జున ఖర్గే. కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కేసి వేణుగోపాల్. ను మర్యాదపూర్వకంగా కలిశారు,మంత్రివర్గవిస్తరణలోఅవకాశంకల్పించినందు కుకాంగ్రెస్పార్టీఅగ్ర నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు

## వేగంగా సాగుతున్న పోచమ్మ ఆలయ నిర్మాణం

### -ఆలయ గర్భగుడి ద్వారానికి పూజలు చేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.10)జనసముద్రం న్యూస్ :**



ఉప్పల్ శాంతినగర్లోని శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.ఇప్పటికే కొన్ని పనులు తుది దశకు చేరుకున్నాయి.ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం రోజున ఆలయ గర్భగుడి ద్వారానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కన్నయ్య పంతులు, లింగంపల్లి రామకృష్ణ,బకారం లక్ష్మణ్,బోనగిరి దాస్,ఎడ్ల కృష్ణ,కోడికల్ల రఘు,తిక్క ప్రకాష్,ఎడ్ల చెందర్,సల్ల ప్రభాకర్,జీత్తు రెడ్డి,రూతమ్మ, సుశీల,ఇందిరా, అనిత, విజయ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా ప్రభుత్వ భూములు రక్షించాలని బీజేపీ డిమాండ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.10) జనసముద్రం న్యూస్**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ నేతలు కాప్రా మండల రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రచార కన్వీనర్ కొమ్ము నర్సింగరావు,ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎం.లక్ష్మణ్ గౌడ్,డి.నాదం,ఎం.గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.బీజేపీ నేతలు డిమాండ్ చేసిన వివరాల ప్రకారం,కాప్రా మండలంలో గుర్తించిన ప్రభుత్వ భూములను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనంలోకి తీసుకోవాలని వారు కోరారు. ఆయా భూముల వద్ద ప్రభుత్వ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని,అలాగే ఫెన్సింగ్ వేసి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రజా ప్రయోజనాల కోసం ఈ భూములను వినియోగించాలని బీజేపీ నేతలు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడడమే కాకుండా,ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు అధికారులను కోరారు.

## మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఈవీఎం వేర్‌హౌస్‌ను తనిఖీ చేసిన సీఈఓ సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.10)జనసముద్రం న్యూస్:**





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్), వీవీప్యాట్ (ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్) వేర్‌హౌస్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి సోమవారం రోజున తనిఖీ చేశారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గౌతం కూడా పాల్గొన్నారు.తనిఖీ సందర్భంగా, సీఈఓ, జిల్లా ఎన్నికల అధికారి మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వేర్‌హౌస్ సీల్‌ను తెరిచి,గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎం, వీవీప్యాట్‌ల పెట్టెలను క్షుణ్ణంగా పరిశీలించారు.

భద్రతా ప్రోటోకాల్ ప్రకారం ఈవీఎం,వీవీప్యాట్‌లను భద్రపరిచిన విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి సీఈఓకు వివరించారు.

తనిఖీ అనంతరం,అన్ని పెట్టెలను మళ్లీ వేర్‌హౌస్‌లో భద్రపరిచి,గోడౌన్‌కు తాళం వేసి సీల్ చేశారు.

తనిఖీ ప్రారంభంలో జిల్లా ఎన్నికల అధికారి గౌతం పూలమొక్కతో సీఈఓ సుదర్శన్ రెడ్డికి సాదర స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,డీఆర్ఓహరిప్రియ,శామీర్‌పేట్ ఎంఆర్ఓ యాదగిరి రెడ్డి,అలాగేవివిధరాజకీయపార్టీలప్రతినిధులుపాల్గొన్నారు

## పేటసన్నెగండ్ల వీఆర్వో పలిశెట్టి వెంకటేశ్వర్లు పై సస్పెన్షన్ వేటు

### వేగంగా చర్యలు తీసుకున్న జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు

**జనసముద్రంన్యూస్, జూన్ 10,**
**పల్నాడు జిల్లా, కారంపూడి**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని పేటసన్నెగండ్ల విఆర్ఓ పలిశెట్టి వెంకటేశ్వర్లు ను సస్పెండ్ చేస్తూ నర్సరావుపేట రెవెన్యూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలుపడే వరకు కారంపూడి మండల తహసిల్దార్ కార్యాలయానికి అటాచ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా మండల కేంద్రం దాటి వెళ్లొద్దంటూ ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

## అధికారుల తీరుపై మండి పడ్డ ఎమ్మెల్యే డా" మురళి నాయక్

- గత ప్రభుత్వంలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ భూములకు ఇండ్ల నిర్మాణానికి అనుమతులు
- పేదవాడికి అన్యాయం జరిగితే సహించేది లేదు
- ప్రభుత్వం చెడ్డ పేరు తీసుకువస్తే చర్యలు తప్పవు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూన్ 10**





మహబూబాబాద్ జిల్లా పట్టణకేంద్రం లో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల రివ్యూ లో ఎమ్మెల్యే మురళీనాయక్ అధికారుల తీరుపై మండిపడ్డారు...గత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ మునిపాలిటీ పరిధిలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ స్థలాలకు ఇండ్లు నిర్మించడానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారు అని అధికారులపై మండిపడ్డారు...అసలు ప్రజల అవసరాలకోసం వినియోగించుకోవాల్సిన గ్రీన్ ల్యాండ్లను ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇతరుల ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం సబబుకదని వాటి పై తక్షణమే వివరణ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు...

అభివృద్ధి పథం లో మహబూబాబాద్ నియోజక వర్గం పరుగులు పెడుతున్న దీనికి.కొంత మంది అధికారులు తీరు తల నొప్పిగా మారిందన్నారు... కానీ నియోజక అభివృద్ధికి కొంత మంది అధికారుల పని తీరు తల నొప్పిగా మారిందన్నారు...

ప్రజా పాలనలో రేవంత్ సర్కార్ లో నిరుపేదలకు ఇండ్లు,పేదల కడుపునిండా సన్న బియ్యం,ఉచిత విద్యుత్,ఉచిత బస్ వంటి పథకాలు,వీటితో పాటు పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల ముందు ఉంచమని ఈ సందర్భంగా తెలియజేశారు.

రానున్న వర్ష కాలం దృష్ట సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు దోమల మందును పిచికారి చేయాలని,అలాగే మున్సిపాలిటీ పరిధిలో విధి లైట్ల సమస్య ను తక్షణమే పరిష్కరించాలని , డ్రైనేజ్ వ్యవస్థను క్లియర్ గా ఉంచుకోవాలని గ్రామాలలో డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు..

అంతేకాకుండా రైల్వే ట్రాక్ తో ప్రజలు ఒక వైపు నుండి మరొక వైపుకు వెళ్లలన్న అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు కావున వారి కోసం రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ను తక్షణమే నిర్మించాలని అధికారులను ఆదేశించ..

ప్రజలకు అందించాల్సిన సేవల విషయంలో ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందు బాటులోఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు..

## సాన్వి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలు వీరే

**కరీంనగర్(జనసముద్రం న్యూస్)జూన్ 10:**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల రేకుర్తిలోని సాన్వి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి సాన్వి బ్యాట్మెంటన్ టోర్నమెంట్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగింది ఈ టోర్నమెంట్లో రెండు విభాగాలుగా ఆటలు జరిగాయి మొదటి విభాగం 35 ప్లస్ విభాగంలో 100 మందికి బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఛాలెంజ్ గా జరిగిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ఫైనల్ గా విజేతలుగా నిలిచిన వారు శరత్ కుమార్ హుజురాబాద్. శ్రీకాంత్ హుజురాబాద్ విజితలుగా నిలిచారు అలాగే 35 ప్లస్ విభాగంలో రన్నర్ గా కరీంనగర్ కు చెందిన చారి. కరీంనగర్ కు చెందిన రాజు రన్నర్ గా నిలిచారు అలాగే రెండవ విభాగం అండర్ 18 విభాగంలో బాలికలకు బాలురకు వేరువేరుగా నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో అండర్ 18 బాలుర విభాగంలో విన్నర్ గా సంజయ్ హర్షవర్ధన్ విజేతలుగా నిలిచారు అలాగే రన్నర్ గా శ్రీజ్ఞాన్, క్షితిజ్ గెలుపొందారు. అలాగే బాలికల విభాగంలో విన్నర్ మేఘన, సంజన విజేతలుగా నిలిచారు .అలాగే రన్నర్ గా వైశాలి హర్షిత విజేతలుగా నిలిచారు. వీరందరికీ సాన్వి విద్యాసంస్థల అధినేత మునిందర్ విజేతలకు 3000 రూపాయల నగతి బహుమతితో పాటు మెమోటో బహుకరించారు, అలాగే రన్నర్ గా నిలిచిన వారికి 2000 రూపాయల నగదు బహుమతితో పాటు మెమెంటో అందజేశారు అనంతరం గెలుపొందిన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ సాన్వి విద్యాసంస్థలు క్రీడాకారులకు ఎప్పుడు అండగా ఉంటాయని సాన్వి విద్యాసంస్థల ద్వారా నేవీ ఆర్మీ డిఫెన్స్ ఉద్యోగాలలో సాన్వీలో శిక్షణ పొందిన 300 మంది విద్యార్థులకు సాన్వి డిఫెన్స్ అకాడమీ ద్వారా ఉద్యోగాలు పొందాలని వారికి సాన్వి ద్వారా చదువుతోపాటు క్రీడలు శిక్షణ ఇచ్చి దేశానికి సేవ చేసే పౌరులుగా తీర్చిదిద్దామని అన్నారు

అలాగే బ్యాట్మెంటన్ రంగంలో ఉత్సాహం ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సాన్వి విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటుందని తెలిపారు అంతే కాకుండా సాన్వి విద్యాసంస్థల్లో కూడా క్రీడా పోటీలు నిత్యం నిర్వహిస్తామని విద్యా సంస్థల ద్వారా బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎప్పుడూ ముందు ఉంటామని తెలిపారు అలాగే ఈ బ్యాట్మెంటన్ టోర్నమెంట్లో కార్యక్రమానికి విశిష్ట అతిథిగావచ్చిన కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ గుంటపల్లి స్వామి. మాస్టర్స్ బ్యాట్మెంటన్ అకాడమీ సెక్రటరీ బాబు. కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు నామ రమేష్ కందుకూరి శంకర్ రాజిరెడ్డి పాల్గొన్నారు అలాగే బ్యాడ్మింటన్ కోచులు మధుకర్. గంగరాజు. రవి లక్ష్మణరావు న్యాయ నిర్ణయితలుగా వివరించారు అండర్ 18 విభాగంలో 140 మంది బ్యాడ్మింటన్ క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు.

రాబోయే రోజులలో బ్యాడ్మింటన్ క్రీడను మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తానని సాన్వి విద్యాసంస్థలు అధినేత మునీందర్ అన్నారు.

## మైనారిటీలకు సముచిత స్థానం ఇవ్వని మంత్రి వర్గ విస్తరణ:-ఎండీ రషీద్

**జనసముద్రం న్యూస్ జూన్ 10: డిండి :**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన మంత్రి వర్గ విస్తరణలో ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం దక్కలేదని నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రానికి చెందిన పట్టణ ముస్లిం మైనార్టీ కమిటీ మాజీ అధ్యక్షుడు, బిఆర్ఎస్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఎండీ.రషీద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల కోసం ఏ ఒక్క పథకం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టలేదన్నారు.

మైనారిటీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్లు పొందేందుకు దరఖాస్తులు స్వీకరించి 10 నెలలు గడిచినానేటివరకులబ్దిదారులఎంపిక జరగలేదన్నారు. షాదీ ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు సంవత్సరం దాటిన చెక్కులు అందటం లేదని,సీఎం ఓవర్సీస్ ఉపకార వేతనాలకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కోర్సు ముగిసినప్పటికీ ఉపకార వేతనాలు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

పెండింగ్‌లో ఉన్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ విడుదలకుమోక్షంకలగటంలేదని,మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాల,మైనారిటీ స్టడీ సర్కిళ్లు మైనార్టీ విద్యార్థులకు అందని ద్రాక్షగానే మిగిలాయన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తున్న మైనారిటి శాఖకు మంత్రిని కేటాయించలేదని, తద్వారా మైనారిటీ సమస్యలు ఆలకించే నాథుడే కరువయ్యాడన్నారు.మైనారిటీ సంక్షేమ శాఖకు నేటివరకు ఐఏఎస్ హోదా కలిగిన అధికారి లేదని, కామారెడ్డి మైనారిటీ డిక్లరేషన్ కలగానే మిగిలిందని అన్నారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనారిటీ సమస్యల పట్ల దృష్టి సారించి,మైనారిటీలకు అండగా నిలువాలని ఆవేదన వెలుబుచ్చారు.

## వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి స్థానిక రైతులతో సంభాషించిన

- రైతు సంక్షేమ శాఖ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**మహేశ్వరం, జనసముద్రం ప్రతినిధి**





ప్రభుత్వ పథకాలపై సమాచారాన్ని రైతులందరికీ తెలియజేయాలని రైతు సంక్షేమ శాఖ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం మాన్ సాన్ పల్లి రామచంద్రగూడ గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. రైతులతో ప్రత్యకంగా సందర్శించారు. అందులో భాగంగా ప్రధానమంత్రి ప్రారంభించిన కృషి సంకల్ప అభియాన్ మే 29 నుండి జూన్ 12 వరకు కొనసాగించినట్టు సుమారుగా ఒకటి పాయింట్ ఐదు కోట్ల మంది రైతులతో ముఖాముఖి ప్రత్యక్ష సంభాషణ కొనసాగిస్తూ 700 జిల్లాలు 2000 పైగా శాస్త్రీయ పరికరాల బృందంలతో నూతన సాంకేతిక ప్రభుత్వ పథకాలపై సమాచారాన్ని రైతులందరికీ తెలియజేస్తూ అలాగే వారి నుంచి అభిప్రాయాలను తెలుసుకొని ఒక నూతన ఆవిష్కరణ డాక్యుమెంటేషన్ ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

ప్రతి ఒక్కరూ వ్యవసాయాన్ని వాడుతూ ఇంకా ముందుకు వెళుతూ అభివృద్ధి చెందాలని శివరాజ్ సింగ్ చౌహాన్ కోరారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,మాజీ జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, పార్లమెంట్ కో- కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram